శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచితా

# సౌందర్య లహరి



294.131
శంక - సౌంద
544

పద్యానువాదకులు :

కీ.శే. డా. బూర్గుల రామకృష్ణారావు

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచితా

# సౌందర్యలహరి

ఆంధ్ర పద్యానువాదకులు :

కీ॥ శే॥ డా. బూర్గుల రామకృష్ణ రావు

PRESENTED BY
ABBURIS

సాధన సమితి

(స్థాపితము 1939)

1-1-336/20, వివేక్‌నగర్,

చిక్కడపల్లి, హైదరాబాదు-500 020.

Cat - 8238 / 12948
294131

ప్రత్యూష ప్రచురణ 21

© సర్వస్వామ్యములు ప్రకాశకునివే :

ప్రతులు : 500

జనవరి 1988

వెల : **Rs. 16/-**

ముఖ చిత్రం : "శీలావీ"

సంకలనం : బూర్గుల రంగనాథరావు
3-4-130, బర్కత్‌పుర,
హైదరాబాదు 500 027.

ప్రాప్తి స్థానము :

(1) SAHITYA NIKETAN
Book Suppliers & Distributors
3 4 857, Barkatpura
HYDERABAD 500027

(2) ఎ. వి. జనార్దన రావు
కార్యదర్శి
సాధన సమితి
1-1-336/20,
వివేక్‌నగర్-చిక్కడపల్లి,
హైదరాబాదు-500020.

ముద్రణ : రాజేశ్వరి ప్రింటర్స్,
3-4-23/3, కాచిగూడా స్టేషన్ రోడ్డు,
హైదరాబాదు-500027.

A C No. 544

ఓం

ఆశిషః

# పురోణి

సంస్కృత బహుభాషా సాహిత్య మాధుర్య పారావారులు, పరమ సజ్జనులు తెలుగుదనము, చెలువుతీర్చినమూర్తులు, కీర్తిశేషులు శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారి పద్య రచన యందీయున్న గుణములు ప్రసాద గుణభరితముగా విద్యమాన మగుచున్నవి.

శ్రీ భగవత్పాదులవారి రచనలందు సౌందర్యలహరి విశిష్టస్థానము కలది. బహుమంత్ర శాస్త్రరహస్యములు, శ్రీవిద్యా మర్మములు, అనేకానేక యోగభూమికానుభవములు దీని రసగర్భ నిర్భరత్వమునకు వన్నె తెచ్చినది. కేవల సాహిత్యరచనగా కూడ ప్రసిద్ధి మహాకోటికి చెందినది. శ్రీ భగవత్పాదులను మహాకవి స్థానమునం దుంచినది. ప్రతి శ్లోకము బహుకావ్యగుణ సంపన్నమైనది. బహ్వ లంకారపుష్టి కలిగినది.

సౌందర్యలహరి యన్న నామకరణములోనే అపహ్నవ అలంకారము. పరబ్రహ్మము, వాగతీతమునైన శ్రీదేవిని వర్ణించు టెట్లు? అందుచేత ఆమె సౌందర్యశోభానంత సాగరమునం దొక్క లహరిని (పాదోద్భవకిరణ లేశమును) వర్ణించుట. శ్రీదేవిని గుప్తముగా నుంచి తత్సౌందర్యలహరీ లేశమును వర్ణించుట. ఇది అపహ్నవము. ఈ యలంకారమన్న శ్రీ భగవత్పాదులకు ప్రీతి మెండు. బహుశ్లోకములయందీ అలంకారమును విన్యసించి సౌందర్యలహరిని అపహ్నవ అలంకారమాలికా చేసినారాయన.

సౌందర్యలహరి యందు ప్రతిపాదింపబడినది వైదికచిచ్ఛక్తి వివర్తవాదము, వామకేశ్వరతంత్రము. భాస్కరరాయాదుల వలె శక్తి పరిణామ వాదముకాదు. ఫలశ్రుతిగా నున్న "పరానందాభిఖ్యం రసయతిరసంత్వద్భజనవాన్" (99 శ్లోకము) దీనికి నిదర్శనము.

శ్రీ రామకృష్ణరావుగారి సూక్ష్మాంశ రమణీయములు గ్రహించి చేసినదియనువాదము. దేవియందు తమకుగల భక్తియే గాదు, శ్రీ భగవత్పాదులవారి యందును తమకున్న భక్తిని వెల్లడించినారీయనువాదమున.

అకృత సుకృతులిట్టి నిర్వహణ చేయలేరు. ఆయన రచనా సామర్థ్యము దీనియందు ప్రకాశించుచున్నది.

నేడు ఆయన కుమారునిచే ప్రకటింపబడుచున్న యీ అను వాదము శ్రీదేవి దయకు పాత్రమై శ్రీ రామకృష్ణరావుగారి పుత్ర పౌత్రాది వంశమునకు శ్రేయస్సాధనము కాగలదని ఆశించు చున్నాము.

శ్రీః పాలయతు సర్వదా

అనేక నారాయణస్మరణములు

అద్వయానంద భారతిస్వామి

C/o శ్రీ జగద్గురు శంకరాచార్య

23 డిసెంబరు 1988 శ్రీశారదాపీఠము శృంగేరి (కర్ణాటక)

# మా మాట

పాలకులు అత్యల్ప సంఖ్యాకులు మాట్లాడే భాషను అనుచితంగా అందలమెక్కించి అధిక సంఖ్యాకుల భాషను అన్యాయంగా అలక్ష్యం చేసి అనాదరణ చూపిన కారణంగా తమ గడ్డమీదనే తమ భాషా సాహిత్యాలు నిస్తేజంగా రూపొందిన పరిస్థితులలో వాటికి యథాశక్తి జవసత్వాలనూ, పరిపుష్టినీ చేకూర్చి మాతృ భాషామతల్లి సేవలో తరించాలన్న తపనతో ఉత్సాహవంతులూ, విద్యాధికులూ అయిన కొంత మంది యువకులు జరిపిన చిరు ప్రయత్నమే హైదరాబాదు నగరంలో "సాధన సమితి" స్థాపనకు నాంది పలికింది. ఇది 1930వ సంవత్సరం నాటి మాట.

తరగని ఉత్సాహంతో, సడలని పట్టుదలతో, అకుంఠిత దీక్షతో మంచి దక్షతతో శ్రీయుతులు నెల్లూరి రామమూర్తి, కందాళ సత్య నారాయణ, సన్నిధానం శ్రీధరశర్మ, పిల్లల వేంకట హనుమంత రావు, విష్ణుభట్ల కామేశ్వరరావు, అమ్మలమడక సూర్యప్రకాశరావు, జె. పూర్ణచంద్రరావు, నెల్లూరి కేశవస్వామి, బూర్గుల రంగనాథరావు, యం. యస్. రాజలింగం, భండారు చంద్రమౌళీశ్వరరావు, భాగి నారాయణ మూర్తి, సింగరాజు లింగమూర్తి ప్రభృతులు సాగించిన అవిరళ కృషి ఫలితంగా ఈ సమితి అనతి కాలంలోనే అఖిలాంధ్ర ప్రాముఖ్యం గల సంస్థగా పరిఢవిల్లింది. సాహిత్యపరంగా సభలు, సమావేశాలు, గోష్ఠులు నిర్వహించటంతో పాటుగా, వివిధ సాహితీ

ప్రక్రియలలో పోటీలు జరపటంతో పాటుగా నిర్మాణాత్మక కృషికి చక్కని సాధనాలైన కలకాలం నిలిచి ఉండదగిన పుస్తకాల ప్రచురణకు సాధన సమితి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. 20 గ్రంథాలు "ప్రత్యూష ప్రచురణలు"గా వెలువరించింది.

కారణాంతరాల వల్ల కొంత కాలం స్తబ్దంగా ఉన్న సాధన సమితి 1979వ సంవత్సరంలో కొత్తరకం కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రముఖ యువ వ్యంగ్య చిత్రకారుడు కీ. శే. "వెంకట్" (ఎ. వి. ఎల్. ఎన్. ప్రసాద్) పేరిట వ్యంగ్య చిత్ర లేఖనంలో పెద్ద ఎత్తున వార్షిక పోటీలు జరుపుతూ ప్రత్యేక సభా కార్యక్రమాలలో విజేతలకు బహుమతి ప్రదానం చేయటంతో పాటుగా ఎంపిక చేసిన పోటీ కార్టూన్లతో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నది. బహుమతి పొందిన కార్టూన్లతో "వ్యంగ్య చిత్ర" ప్రచురణలు వెలువరిస్తున్నది.

ఉత్తమ విద్యా ప్రబోధ సాధనంగా వ్యంగ్య చిత్రం ప్రాముఖ్యాన్ని పురస్కరించుకొని మన జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో ముఖ్యమైనదైన కుటుంబ సంక్షేమ కార్యక్రమ ప్రగతికి వ్యంగ్య చిత్రాన్ని కూడా ఒక సాధనం చేయాలన్న ఉద్దేశంతో సాధన సమితి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుటుంబ సంక్షేమ విభాగం వారి సహాయంతో "కుటుంబ సంక్షేమం" విషయాలపై విస్తృత స్థాయిలో ఇప్పటి వరకు మూడు కార్టూన్ పోటీలను విజయవంతంగా నిర్వహించింది. పోటీలకు వచ్చిన ఉత్తమ కార్టూన్లతో "వ్యంగ్య చిత్ర" ప్రత్యేక సంచిక ప్రచురించింది.

బహు భాషా కోవిదుడు, పండితుడు, గ్రంథకర్త, న్యాయవాది, మేధావి, స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రముఖ ప్రజా నాయకుడు,

పూర్వపు హైదరాబాదు సంస్థానంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వానికి తొలి ముఖ్యమంత్రి, కేరళ ఉత్తర ప్రదేశ్, రాష్ట్రాల మాజీ గవర్నరు అయిన డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు గారు పాండితీ ప్రకర్షతో ఆంధ్రీకరించిన ఆదిశంకరాచార్యుల వారి "సౌందర్యలహరీ" గ్రంథాన్ని తెలుగు పాఠక లోకానికి అందించే అదృష్టం కలిగినందుకు సాధన సమితి సంతోషిస్తున్నది, గర్విస్తున్నది. సాధన సమితి పురోభివృద్ధికి గట్టి చేయూతనిచ్చిన ముఖ్యులలో కీ. శే. బూర్గుల రామకృష్ణ రావు గారు ఒకరు.

అధిక వ్యయ ప్రయాసలతో ఈ గ్రంథ ప్రచురణకు సంకల్పించి సాధన సమితి ప్రచురణగా దీని వెలువరించటానికి ఉదారంగా నిశ్చయించిన స్వర్గీయ రామకృష్ణరావు గారి కుమారులు, సాధన సమితి స్థాపకులలో ఒకరు, క్రియాశీల సభ్యులు అయిన శ్రీ బూర్గుల రంగ నాథ రావు గారికి ఈ సందర్భంలో హార్దిక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సాధన సమితి స్థాపక సభ్యులుగా శ్రీ బూర్గుల రంగనాథ రావు గారికి ఈ సంస్థ పట్ల గల ప్రత్యేక అభిమానాన్నీ, అనుబంధాన్నీ దీని అభివృద్ధి పట్ల గల ఆసక్తినీ వారి ఈ వితరణ, ఔదార్యం ద్యోతకం చేస్తున్నది.

ఈ పుస్తకం విశేషంగా మన్ననలు పొందగలదని ఆశిస్తున్నాము.

14 జనవరి 1989

వివేక్‌నగర్, చిక్కడపల్లి,
1-1-380/20,
హైదరాబాదు-500020.

అక్కిరాజు జనార్దన రావు
సాధన సమితి కార్యదర్శి

# నివేదన

1982 మార్చి, ఏప్రిల్, మే నెలలలో, అప్పటి ఆంధ్ర ప్రభుత్వ సమాచార పౌర సంబంధ శాఖ వారిచే ప్రచురింపబడుచుండిన "ఆంధ్రప్రదేశ్" మాస పత్రికలో మా నాన్నగారు కీ॥ శే॥ బూర్గుల రామకృష్ణరావు గారి "సౌందర్యలహరి" ఆంధ్రానువాద పద్యాలు ప్రకటింపబడినా మళ్ళీ ఈ పద్యాలను పుస్తకరూపంగా వెలువరించుటకు గల ప్రబల కారణాన్ని తెలుపుట యుక్తమని నాలుగు మాటలు వ్రాస్తున్నాను.

నా వద్ద లభ్యమైన మా నాన్న గారి చిత్తు పద్యాల మాతృక మరియు మూడు సవరించబడిన వ్రాతప్రతులను, చివరకు వారి స్వహస్తముతో సిద్ధపరచుకున్న ముద్రణ యోగ్య ప్రతి (Press Copy)ని చూసిన తరువాత, వారత్యంత శ్రద్ధాభక్తులతో శ్రీ మచ్ఛంకర భగవత్పాదాచార్యుల "సౌందర్యలహరీ" స్తోత్ర మణిహారాన్ని మూలానుసరణముగ ఉన్నత ప్రమాణంలో తీర్చిదిద్దుటకు చేసిన విశేష కృషి నన్ను సంభ్రమాశ్చర్యచకితునిగా చేసింది. కాని వారు సిద్ధపరచుకున్న (Press Copy)లోని పద్యాలను "ఆంధ్రప్రదేశ్"లో ముద్రింపబడిన పద్యాలను గమనించగా చాల వ్యత్యాసం కనపడింది. అంతే కాక, 1988లో మా నాన్న గారి రచనలపై సిద్ధాంత వ్యాసము వ్రాసి కాకతీయ విశ్వవిద్యాలయము నుండి డాక్టరేటు పట్టమునందుకున్న శ్రీ సర్దారి నాగభూషణరావు గారు "ఆంధ్రప్రదేశ్"లో ముద్రితమైన

పద్యాలనాధారంగా తీసికొని చేసిన కొన్ని సహేతుక విమర్శనలు నా కంట బడెను. అందుచేత మా నాన్నగారు రచించి యుంచుకొన్న పాఠాంతర పద్యాలను కొన్ని ముద్రిత పద్యాలకు మారుగా జొప్పించి శ్రీ ఆదిశంకరుల వారి మూల శ్లోకాలతో సహా ఒక లఘు పుస్తకంగా ప్రకటించాలనే అభిలాష నాలో బలంగా నాటుకొన్నది. కాని అకించనుడను, అల్పజ్ఞుడనైన నేనీ పనికి పూనుకొనుట మొదలు దుస్సాహసమే అనిపించినా, స్వాధ్యాయ ఫలితంగాను, విద్వత్కవివరేణ్యులు, పండిత ప్రకాండులు, సంస్కృతాంధ్ర బహుళ గ్రంథకర్తలునగు బ్ర॥ శ్రీ॥ విద్వాన్ కల్లూరి వేంకట సుబ్రహ్మణ్య దీక్షిత మహోదయుల సూచనలతోపాటు వారి సమధిక ప్రోత్సాహం కూడ లభించగానే ఈ ప్రయత్నము దుస్సాహసము కానేరదని తోచి ఉపక్రమించినాను. నాచేత అధిగతములైనవి ఈ క్రింది మూడు గ్రంథములు మాత్రమే.

1) శ్రీ వాణీ విలాస్ ప్రెస్ శ్రీరంగం వారెప్పుడో నాగరలిపిలో ప్రకటించిన శ్రీ శంకరుల వారి మూల సంస్కృత శ్లోకముల సంపుటి. (దీని వెల కేవలం "20 నయా పైసలు". ఈ అత్యల్పమైన వెలను బట్టియే దీని ముద్రణ కాలమునూహింప నగును).

2) 1967లో, చెన్నపురి వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారు, ఆంధ్రటీకా తాత్పర్య సహితంగా ప్రకటించిన "సౌందర్యలహరి".

3) శ్రీ జగద్గురు శృంగేరి శ్రీ శారదా పీఠ సంస్థాన యాజమాన్యమున ప్రకటింపబడిన శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత "స్తోత్ర కదంబము" ద్వితీయ ముద్రణ 1981.

పై పుస్తకాల ఆధారంతోనే ఈ పుస్తకంలో కొన్ని వివరణలను అధో జ్ఞాపికలను, పాఠాంతరాలను, ముఖ్యంగా పద్యపూర్వ అవతారికలను చేర్చుట సంభవమైనదని తెలుపుతూ ఆయా ప్రకటనకర్తలకు నా కృతజ్ఞతాభివందనములర్పిస్తున్నాను.

## "పురోవాక్" ప్రదాతల గురించి.

ఈ పుస్తకానికి "పురోవాక్"ని అనుగ్రహించిన శ్రీ పరమహంస పరివ్రాజకాచార్యవర్యులైన శ్రీమదద్వయానంద భారతీ స్వామి వారి పూర్వాశ్రమ నామధేయము తుమ్మలపల్లి రామలింగేశ్వర రావు గారు. వీరు ఆంధ్ర పాఠక లోకానికి, ప్రత్యేకంగా శ్రీ శంకర భగవత్పాదాచార్య కృతుల తెనిగించుటే కాక విపులమైన వారి సవ్యాఖ్యాన గ్రంథాలను పఠించిన వారికి, సుపరిచితులు. గీర్వాణాంధ్రాంగ్లాద్యనేక భాషా కోవిదులు. వారి ముఖ్య వ్యాఖ్యాన సోదాహరణ సచిత్ర గ్రంథము "సౌందర్యలహరి", దాదాపు నాలుగు వందల యాభై పుటలు గలది, టాగూరు పబ్లిషింగ్ హౌస్ హైదరాబాద్ వారిచే 1982లో ప్రచురింపబడింది. "సౌందర్యలహరి"పై ఇంత వరకు ఇట్టి ప్రామాణికమైన ఉద్గ్రంథమును నేను చూడలేదు. శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత స్తోత్ర ముక్త్యావళి శ్లోక సముచ్చయమును "స్తోత్ర కదంబ"మను పేరుతో శ్రీ శృంగేరీ జగద్గురువుల ఆనతి మేరకు ఆంధ్ర తాత్పర్య సహితంగా (కొన్నిటికి వ్యాఖ్యానము కూడ) వ్రాసి వీరు ప్రకటించిరి. ఈ "స్తోత్ర కదంబము"లోని సౌందర్యలహరి శ్లోకాలకు ముందున్న "అవతారిక"లను ఇంచుక మార్చి మా నాన్న గారి తెలుగు అనువాద పద్యాలకు ముందు చేర్చుటకై శ్రీ రామలింగేశ్వర రావు గారి అనుజ్ఞలతయు సందర్భ

మున, వారు నా విజ్ఞాపనమును మన్నించి "వ్యరోధి" అను-శీర్షికన వస్తు నిర్దేశముతో పాటు తమ అమూల్యాశీస్సులను కూడ అందజేసిరి. వారికివే నా కృతజ్ఞతాపూర్వక ప్రణిపాతములు. (శ్రీ రావుగారిటీవలనే తురీయాశ్రమమును స్వీకరించి శ్రీమదద్వయానంద భారతీ స్వామి యను అభిదానముతో, శ్రీ శృంగేరీ జగద్గురు శంకరాచార్య శ్రీ శారదా పీఠ సంస్థానములో 'ఆత్మానుసంధానము'తో పాటు ప్రస్తుతము ప్రాచీన లిఖిత శాస్త్ర గ్రంథములను పరిశోధించి సంకలనము చేయు బృహత్కార్యములో నిమగ్నులై యున్నారు.)

## 'అమృత లహరి' ప్రసాదకులు-

శ్రీమదద్వయానంద భారతీ స్వాముల అనుమతిని, ఆశీస్సులను పొందిన తర్వాత, హైదరాబాదు విశ్వవిద్యాలయ తెలుగు శాఖ ప్రధానాచార్యులు, విఖ్యాత సాహిత్య పరిశోధకులు, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీతలు పండిత విమర్శకులు, "ఆలోకన" అను వార్షిక వాఙ్మయ సూచి యొక్క ముఖ్యసంపాదకులునైన ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారిని ఈ పుస్తకానికి పీఠిక ప్రదానము చేయవలసినదని వేడగా, సహజ సహృదయ కరుణాంతరంగులగు వారు, నా కోర్కెను కాదనక "ఆనందలహరి"యను సార్థక నామాంతరముతో పీఠిక రూపంగా ఒక అమృత భాండాన్నే ప్రసాదించిరి. "రామ కథా మాధుర్యానికి హాయిసుధ కల్పించి ఆత్మారామ సందర్శన వ్యాఖ్యా పటిని ఆధ్యాత్మిక చింతనాతో ఆస్వాదించిన వారు, ఆనందలహరీ పీఠికలను పరిపుష్ఠ భరితమైన అమృత కలశములో నుంచి పంచి యిచ్చుటలో ఆశ్చర్యము కాని అతిశయోక్తి కాని ఆవంతయు లేదని మనవి చేస్తున్నాను. ఆచార్య సుబ్రహ్మణ్యం గారు, పండిత పామరు

లను ప్రాచీనార్వాచీనులను తమదైన ఒక ప్రత్యేక వాక్పటిమతోను రచనా శైలీశిల్పములతోను సమానంగా అలరిస్తున్న కమనీయ సారస్వత తపస్వులు, గీర్వాణాంధ్ర వాఙ్మయ సింధువును తమ గుప్పిటిలో బంధించి ఉత్తమ సాహితీ వేత్తలను రూపొందించిన దేశికులు వారి గురించి నాలోటి అజ్ఞుడు ఇంతకన్న యెక్కువచెప్పుట అగ్గివుల్లతో ఆదిత్యుడిని చూపించినట్లే అగును. కనుక వారికివే నా హార్దిక కృతజ్ఞతా పూర్వక సవినయ నమోవాకములనర్పిస్తున్నాను.

ఈ విధంగా అన్ని హంగులు సమకూర్చుకొన్నప్పటికీ, పుస్తకాన్ని ఏదైనా సాహిత్య సంస్థ ద్వారానో, యెవరైన సాహితీ ప్రచురణకర్తల పరంగానో ప్రచురింపజేసిన బాగుండుననిపిస్తున్నప్పుడు మా సాధన సమితే ఎందుకు ప్రచురించగూడదను ప్రశ్న నాలో ఉత్పన్నమైంది. తత్ఫలితంగా 'సాధన సమితి' ప్రస్తుత కార్యదర్శులు, సాహితీపరులు "కలం విందు". "ఇంకీ లోకం" మొదలగు గ్రంథకర్తలు, అనువాదకులు, శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయ సహాయ కార్యదర్శులు, ఆరోగ్య శాఖ ఉప సంపాదకులునగు శ్రీ అక్కిరాజు జనార్దనరావు గారితో సంప్రదించగా వారు వెంటనే, "సాధన సమితి" లోగడ వెలువరించిన "ప్రత్యూష ప్రచురణ"ల పరంపరలో ఈ "సౌందర్య లహరి"ని చేర్చుటకు సంతోషోత్సాహాలతో అంగీకరించిరి. అందుకు వారెంతో అభినందనీయులు. వారికినీ నా కృతజ్ఞతలు.

చక్కగా సకాలంలో ఈ పుస్తకాన్ని ముద్రించి యిచ్చిన రాజేశ్వరి ప్రింటర్స్ యాజమాన్యమునకు నా అభినందనలు.

హైదరాబాదు,
31-1-1989

ముద్గల రంగనాథ రావు
సంకలనకర్త.

# ఆనందలహరి

ఆచార్య జి. వి. సుబ్రహ్మణ్యం
హైదరాబాదు విశ్వవిద్యాలయం

"తవ స్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః
పయః పారావారః పరివహతి సారస్వత మివ
దయావత్యా దత్తం ద్రవిడ శిశురాస్వాద్య తవ యత్
కవీనాం ప్రౌఢానామజని కమనీయః కవయితా" (శ్లో 75)

ప్రౌఢకవుల్లో ఒకడుగా పరిగణింపబడే ద్రవిడ శిశువు తన కవిత్వ మహత్త్వానికి జగన్మాత ఇచ్చిన స్తన్యమే కారణమని స్మరిస్తున్నాడు. స్తన్యం మాతృహృదయసారం. వాత్సల్యరసం. అది పయఃపారావార సదృశం. ఆ పాలసముద్రాన్ని త్రావిన ద్రవిడ శిశువు సాక్షాత్ ఆదిశంకరులే.

లోకంలో ప్రతి జీవికి ఇద్దరు తల్లులుంటారు. ఒక తల్లి ఇహానికి సంబంధించిన పాలిచ్చేది; మరొక తల్లి పరానికి సంబంధించిన పాలిచ్చేది. ఒకరు కన్నతల్లి; మరొకరు గురువు లేదా ఉపాస్య దైవం. పరాతత్త్వం తెలిపే గురురూప మాతయొక్క పరిపూర్ణ వాత్సల్యాన్ని చవిగొన్న ముముక్షువనే శిశువు కన్నతల్లినే. తెలివి

తల్లినీ దైవరూపంగా భావిస్తారు. 'మాతృదేవో భవ' అనే అనుభవాన్ని పొంది ఆ రెండురూపాలను ఒక తత్త్వంగానే ఉపాసిస్తాడు. 'సౌందర్యలహరి'లోని తల్లి ఇహపరజ్ఞానదుగ్ధప్రదాయినియైన దివ్య మాత. అందువల్లనే ఆమె స్తన్యం సారస్వతం.

శ్రీ శంకర భగవత్పాదులు 'ద్రవిడశిశువు'గా తల్లిపాలనే సారస్వత క్షీరాన్ని కడుపారా గ్రోలిన గడుసరి. వారు త్రాగక పూర్వం ఆ తల్లిపాలను స్కందగణపతులు సేవించారు. వారిని శంకరులు స్మరించారు కూడా.

"సమం దేవి స్కంద ద్విపవదన పీతం స్తనయుగం
తవేదం నఃఖేదం హరతు సతతం ప్రస్నుతముఖమ్
యదాలోక్యాశంకాకులితహృదయో హాసజనకః
స్వకుంభౌ హేరంబః పరిమృశతి హస్తేన ఝడితి" (శ్లో 72)

జగన్మాత కిద్దరు బిడ్డలు. ఇహపరజ్ఞాన పిపాసలకు ప్రతీకలు. ఇద్దరినీ వాత్సల్యంతో దరికి తీసింది జ్ఞానమాత. స్కందుడు పరాక్రమానికీ, పురుషకారానికీ, ప్రాకృతిక శక్తికీ, ఇహలోకకాంక్షకు ప్రతీక. అతడు ఒకవైపు తల్లిపాలను తన్మయత్వంతో త్రాగుతున్నాడు. రెండవవాడు గజాననుడు; అయినా వయసుకు పెద్దవాడు. అతడు జిజ్ఞాసకు ప్రతీక. అందువల్లనే పాలుత్రాగుతూ ఆలోచిస్తున్నాడు. తల్లి పాలిండ్లను చూచి తన కుంభములను తుండంతో తడవుకొంటున్నాడు. ఈ కల్పన ఎంత అద్భుతం!

గజాననుడు త్రాగుతున్నది జ్ఞానదుగ్ధము. అవి అతనికి వంట బట్టాయి. తుండంతో సహస్రారాన్ని తాకి చూచుకుంటున్నాడు. అక్కడ అతనికి తోచేది ఆనందభైరవ తత్వం. ఈ అంశాన్ని ఈ క్రింది శ్లోకంతో అన్వయించుకోవాలి.

"శరీరం త్వం శంభోః శశిమిహిర వక్షోరుహయుగం
తవాత్మానం మన్యే భగవతి నవాత్మాన మనఘం,
అతశ్శేషశ్శేషీ త్వయ ముభయసాధారణతయా
స్థితస్సంబంధో వాం, సమరస పరానందపరయోః" (శ్లో. 34)

ఇందులో స్తనయుగ్మం సూర్యచంద్రులుగా చెప్పబడింది. ఆ స్తన యుగ్మాన్ని కలిగియున్న తల్లి ఆనందభైరవ చిచ్ఛక్తి కళ. ఆమె ఆ శివునకు శరీరంగా గోచరిస్తున్నది. ఆయన రూపమే ఆమె రూపంగా అభేదాద్వైతానుభవాన్ని అందిస్తున్నది. ఈ అనుభవాన్ని సూచించేది గజాననుడు స్వీయ కుంభస్థలాన్ని కరంతో స్పృశించు కోవటం. శంకరులు, సూర్యచంద్ర స్తనమైన చిదానందమాతను షట్చక్రమార్గంలో దర్శించాలని 36 వ శ్లోకంనుండి 41 వ శ్లోకం వరకూ సూచించారు. సూర్యస్తన్యాన్ని త్రాగిన స్కందుడు పరాక్రమాన్ని తేజాన్ని ఫలంగా పొందాడు. అక్కడ జిజ్ఞాసకు ప్రసక్తియే లేదు. చంద్రుడు అనుభవజ్ఞానానికి ప్రతీక. తత్స్తన్యాన్ని త్రాగుచున్న గజాననుడు మాత్రం జ్ఞానదుగ్ధం త్రాగి సహస్రారందాకా సాగి అక్కడ భాసించే చిదానందాకారతత్వాన్ని భావిస్తున్నాడు. అదీ తల్లికి ఆనందదాయకమైనది. ఆమె నవ్వింది.

తల్లి నవ్వు ఆమె కరుణకు చిహ్నం. ప్రసన్నతకు, ప్రసాదానికి ప్రతీక.

విశేషమేమంటే స్కందగజాననులు కలిసి త్రాగిన స్తన్యాన్ని ద్రావిడ శిశువైన శంకరులు ఒక్కరే త్రాగారు. సూర్యాంశమైన వక్షోజంనుండి త్రాగినపాలు శంకరులకు జ్ఞానాన్ని ప్రసాదించాయి. చంద్రాంశమైన వక్షోజంనుండి గ్రోలిన పాలు కవిత్వాన్ని ప్రసాదించాయి. ఆత్మజ్ఞానపూర్ణుడైన అవధూత కవితా కళాపూర్ణుడుగా కూడా ప్రకాశించటానికి దేవీకటాక్షమే కారణం.

శ్రీ శంకరుల ప్రస్థానత్రయ భాష్యాలు, వివేకచూడామణి, స్తోత్ర సాహిత్యం ఇవన్నీ శ్రీదేవీ ప్రసాదరూప క్షీరపానం వలన కలిగిన సారస్వత శక్తియే. వివేకచూడామణి, ప్రస్థానత్రయభాష్యాదులు జ్ఞానులకు చింతామణులు. స్తోత్ర వాఙ్మయం భక్తులకు, సహృదయులకు ఆత్మానందసంధాయకమైన రసమార్గం.

శ్రీ శంకర భగవత్పాదులు రచించిన స్తోత్రసాహిత్యమంతా ఒక యెత్తు. లహరీ శబ్దవాచ్యాలైన స్తోత్రాలు మరో యెత్తు. శివానంద లహరి, సౌందర్యలహరి, ఆనందలహరి, జీవన్ముక్తానందలహరి- ఇత్యాదులు లహరీస్తుతులు. లహరిఅంటే ఒక పెద్ద అల. 'ఆనంద లహరి' అని శంకరులు మూడింటికి పేర్లు పెట్టారు. నిర్వికల్పమైన ఆనందచేతనంలో నుండి భక్తి ప్రేరితమైన భావతరంగం కురంగ

లించినప్పుడు వెలువడిన కవితామకరందధార కావటంచేత ఆ యా స్తుతులను లహరులనుగా పేర్కొనటం సార్థకమని చెప్పవచ్చు.

శ్రీ శంకరులు ఎంతటి జ్ఞానులో అంతటి కవివతంసులు. అద్వైతానందస్థితిలో ఆయన యతీంద్రులు. ఆనందలహరీ భక్తి కవితావేశంలో ఆయతీంద్రులే కవీంద్రులు. జ్ఞానంనుంచి భక్తి పొంగారటమే శంకరుల కవితాస్వభావం. దానికే మారుపేరు 'లహరి'. పరమానందలహరి అనీ, సౌందర్యలహరి అనీ, అమృత లహరి అనీ, శృంగారలహరి అనీ – ఇలా శంకరులు స్తుతులలో తరచు పేర్కొనటం కూడా ఆ మహాత్ముని యతీంద్రత్వ, కవీంద్రత్వ స్థితులకు వ్యంజకమై భావుకమనోహ్లాద హేతువు లౌతున్నవి. స్వాత్మానుభూతి కోసం సరస్వతి నాశ్రయించిన సాత్త్విక భక్తియోగమే స్తుతి వాఙ్మయ పరమార్థం. "సరస్వత్యా స్సూక్తీ రమృతలహరీ కౌశలహరీః" అన్నారు శంకరులు. అందే భారతి వాక్కును అమృతలహరిగా భావించారన్నమాట. అంతేకాదు. సరస్వతీ పరప్రసాదలబ్ధమైన కవి వాక్కు 'శృంగారలహరి' అని కూడా సంభావించారు.

"కవీంద్రాణాం చేతః కమలవన బాలాతపరుచిం
భజంతే యే సంతః కతిచి దరుణామేవ భవతీం,
విరించి ప్రేయస్యా స్తరుణతర శృంగారలహరీ
గంభీరాభిర్వాగ్భి ర్విదధతి సతాం రంజనమమీ" (శ్లో. 16)

శంకరుల భక్తి కవిత స్వభావంచేత పరమానందలహరి; సాత్త్వ త్వంచేత అమృతలహరి; స్వరూపంచేత శృంగారలహరి.

సౌందర్యలహరి, పరాశక్తిని గూర్చిన భక్తిస్తోత్ర రచన. ఆమెను శంకరులు చిత్కళగా ఉపాసించి, దానివలన తాను పొందే ఆత్మానందాన్ని అక్షర జగత్తులో పరమానందంగా ఆవిష్కరిస్తారు.

"తటిల్లేఖాతన్వీం తపన శశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరి కమలానాం తవ కలామ్,
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాన్తః పశ్యన్తో దధతి పరమానందలహరీమ్" (శ్లో.21)

ఈ శ్లోకం వ్రాసిన శంకరులలో కవికంటె జ్ఞాని ఎక్కువగా గోచరిస్తాడు. రసానుభవం ఆత్మానుభవంగా పర్యవసిస్తున్న అనుభవాన్ని పఠితపొంద గలుగుతాడు. ఆత్మానుసంధానికి అనువుగా అమర్చబడిన స్తుతిని చదివినప్పుడు కలిగేది పరమానందలహరి. ఇది శంకరుల కవితలో సహజంగాప్రకాశించే స్వభావం.

యోగి - భావుకుడైన భక్తునివలె దేవీతత్త్వాన్ని భావిస్తూ తన అనుభూతిని ఆలోచనామృతంగా కవితామయం చేస్తే జనించేది అమృతలహరి. మచ్చు కొక ఉదాహరణం.

"జపో జల్ప శ్శిల్పం సకలమపి ముద్రా విరచనా
గతిః ప్రాదక్షిణ్య క్రమణ మశనాద్యాహుతి విధిః,
ప్రణామ స్సంవేశః సుఖ మఖిల మాత్మార్పణ దృశా
సపర్యా పర్యాయ స్తవ భవతు యన్మే విలసితమ్" (శ్లో.27)

వాగ్రూప కీర్తనం, ప్రదక్షిణం, భోజనం, చేష్టలు, పొరలాటలు-అన్నీ ఆరాధన విశేషాలుగా మారటం ఇందులో విశేషం. లౌకికాలన్నీ భగవదర్పితాలై సర్వమూ దివ్యాలుగా మారే భక్తిమార్గం ఇందులో ధ్వనిస్తుంది. ఈ శ్లోక రచనలో శంకరులు కవిగా కంటె ఎక్కువగా భక్తుడుగా గోచరిస్తారు. ఇందులోని భావం, భావోచిత మైన పదబంధం మధురాతిమధురంగా ఉండటంచేత ఈ శ్లోకం పఠితకంఠం చేసింది అమృతలహరి.

శంకరుల కవితలో పొంగే శృంగారలహరి స్వరూపవర్ణనకు సంబంధించింది. సౌందర్యలహరిలో శ్రీదేవి మంత్ర తంత్ర యోగ విద్యా జ్ఞాన తత్త్వాత్మకంగా ఎంత వర్ణింపబడిందో మధురమనోజ్ఞ దివ్యమూర్తిగా అంత భావింపబడింది. అయితే మూర్తిని వర్ణించినా అందులోని స్ఫూర్తినే శంకరులు దర్శించి వర్ణించారు. మూర్తి నుండి స్ఫూర్తికి, స్ఫూర్తి నుండి జ్ఞానదీప్తికి చేసే ప్రయాణమే సౌందర్యలహరి ప్రస్థానం. అందులో మూర్తిలోని స్ఫూర్తిభావనం శృంగారం; తద్భావభావనం శృంగారలహరి. శృంగారలహరిని చిదానందలహరిగా మార్చుకొనే యోగాన్ని శంకరులు ఈ శ్లోకంలో సూచించారు.

"సుధాసింధోర్మధ్యే సురవిటపి వాటీ పరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చింతామణి గృహే,
శివాకారే మంచే పరమశివపర్యంకనిలయాం
భజంతి త్వాం ధన్యాః కతిచన చిదానందలహరీమ్" (శ్లో. 8)

లౌకిక సౌందర్యాన్ని ఆలంబనంగా చేసుకొని దివ్యసౌందర్యాన్ని తద్వారా ఆత్మానందాన్ని సాధించటం శ్రీ శంకరుల స్తుతిసాహిత్య ప్రస్థానం.

సౌందర్యలహరిని గురించి ఒక కథ లోకంలో వ్యాపించి ఉన్నది. శంకరులు కైలాసం నుండి అయిదు శివలింగాలను, సౌందర్యలహరిని తీసికొని వస్తూ ఉండగా నందీశ్వరుడు సౌందర్య లహరిని లాక్కొన్నాడట. శంకరులు తమ పట్టు వదలకపోవటంతో 41 శ్లోకములున్న భాగం వారి చేతిలోనే మిగిలిపోయి, మిగిలిన గ్రంథభాగం నందీశ్వరుని చేతికి చిక్కిందట. శంకరు లా తరువాత 42 నుండి 100 వ శ్లోకం వరకు తాము పూరించి గ్రంథాన్ని సంపూర్ణం చేశారట. ఇది ఎంతవరకు నమ్మదగినదో చెప్పటానికి వీలులేనిది. కాని, 42 వ శ్లోకం నుండి దేవి యొక్క బంగారు కిరీటం నుండి పాదాలవరకూ ప్రత్యంగాన్నీ వర్ణించే శ్లోకాలు కనవస్తాయి. 41వ శ్లోకం వరకూ అంగాంగ వర్ణన ప్రసక్తిలేదు. పైపెచ్చు "సుధాసింధోర్మధ్యే", "మహీం మూలాధారే", "సుధా ధారాసారైః" మొదలైన శ్లోకాల్లోనూ, 36 నుండి 41 వరకూ ఉన్న

శ్లోకాల్లోనూ యోగశాస్త్ర రహస్యాలెన్నో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి. "చతుర్భిః శ్రీకంఠైః" అనే శ్లోకంలో శ్రీచక్రరాజ స్వరూపం అభివర్ణింపబడి ఉన్నది. "స్మరం యోనిం లక్ష్మీం" మొదలైన శ్లోకాల్లో మంత్రశాస్త్ర రహస్యాలు పొదుగబడి ఉన్నాయి. ఇటువంటి శ్లోకాలన్నీ 41 వ సంఖ్య వరకే ఉండటం విశేషం. ఈ భాగానికి ఆనందలహరి అనే పేరు ప్రసిద్ధం. 42 నుండి చివరి వరకూ గల స్తుతి కావ్యభాగానికి మాత్రమే సౌందర్యలహరి అని ప్రతీతి. సౌందర్యలహరిలోని ఒక్కొక్క శ్లోకానికి ఒక్కొక్క యంత్రం, బీజాక్షరసంపుటి కలవని మంత్రతంత్ర శాస్త్రజ్ఞులు చెపుతారు. శ్రీ శంకరభగవత్పాదులు ద్రష్టలు. వారి దర్శనంలో యంత్రమంత్ర తంత్రాదులే కాక, యోగాదులే కాక, పరబ్రహ్మ తత్త్వ దర్శనం కూడా ప్రతిఫలిస్తుంది. శ్లోక రచనామాధుర్యం శంకరుల కవితా కళారూప శృంగారం; శ్లోకభావ మాధుర్యం వారి కవితా స్వభావచింతనామృతం. శ్లోకతత్త్వ తాత్పర్యం వారి కవితాఫలమైన పరమానందం. శంకరుల కవిత్వం వింటే మొదట కలిగేది శ్రవణానందం. ఆపైన ఆలోచించినకొద్దీ కలిగేది రస బ్రహ్మానందం।

శంకరుల స్తుతి సాహిత్యాన్ని ఎందరో ఎన్నివిధాలుగానో అనువదించారు. మాన్యులు బూర్గుల రామకృష్ణరావుగారు చేసిన ఈ అనువాదం భావానువాదచ్ఛాయల్లో సాగింది. భావానువాద లక్షణం పునస్సృష్టికి దగ్గరగా ఉంటుంది. సంస్కృత శ్లోకంలో

ఒక నిర్మాణం, ఒక అభివ్యక్తి, ఒక శైలి ఉంటుంది. వాటిని చదివిన పఠితకు ఒక కళానుభవం కలుగుతుంది. అటువంటి అనుభవాన్ని అనువాదం కూడా తెలుగులో పఠితకు కల్పించే యత్నం చేసేది భావానువాదం శ్రీనాథాదులు నడిచిన మార్గం ఇది. శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఆ మార్గంలో ఈ కృతిని సుకృతిగా సంతరించారు.

బూర్గులవారు బహుభాషాకోవిదులే కాదు; బహుభాషాకవితా విశారదులు. ఈ రచనలో వారి తెలుగు పద్యరచన సమీక్షించ తగింది. మూలశ్లోకానుభవాన్ని తెలుగులో తీసికొనిరావటానికి అటు తత్సమశైలినీ, ఇటు అచ్చశైలినీ, ఒక్కొక్కసారి మిశ్రశైలినీ అనువెరిగి ప్రయోగించగల నైపుణ్యం వారు సమర్థవంతంగా ప్రదర్శించారు. ఉదాహరణకు 1) తత్సమపద బాహుళ్యమైన రచనకు 7 వ శ్లోకానువాదాన్ని గ్రహించవచ్చు; 2) అచ్చికమైన శైలికి 6 వ శ్లోకానువాదాన్ని గ్రహించవచ్చు; 3) మిశ్రశైలికి 41 వ శ్లోకానువాదాన్ని గ్రహించవచ్చు.

"హరకోపాగ్ని శిఖాకలాపములచేఁ నంతర్విలీఢుండునై
మరుఁడున్ నీదు గభీరనాభి సరసిన్ మాటొంద, తద్దగ్ధిత
స్మర దేహంబునఁ బుట్టు ధూమలతికా జాలమ్ము నూగారుగా
నమరెల్లన్ మదినెంతు రో యచలకన్యా! శంకర ప్రేయసీ!"(76)

దీనికి మూలవిచారం చేయనవసరం లేదు. శ్రీనాథమహాకవి శైలిలో జాలువారిన తెలుగు పద్యం. మూలశ్లోకభావం తెలుగు పద్యంలో స్వతంత్ర రచనాశిల్పంగా అవతరించింది. అనువాదంగా కాక అభినవ సృష్టిగా నిలిచింది. అనువాద రచనకు ఇంతకంటె గొప్పలక్షణం మరొకటి ఉండబోదు. తెలుగు ఈ రచన ఆనంద లహరి.

బూర్గులవారు సమగ్రవ్యక్తిత్వం కలిగిన రాజకీయ వేత్తలలో పేర్కొనదగినవారు. సాంఘికంగా, సాహిత్యపరంగా ఎంత ఉన్నత వ్యక్తిత్వాన్ని సాధించారో ఆధ్యాత్మికంగా అంతటి ఉదాత్త శ్రేణిని అందుకున్నారు. లేకపోతే శంకర భగవత్పాదుల రచనను చేపట్టరు. తండ్రికి తగిన కుమారులు శ్రీ రంగనాథరావుగారు. అక్షయంగా తమకందిన తండ్రిగారి వాఙ్మయ మూలధనాన్ని అక్షరంగా నిలిపి లోకానికి పంచి ఇస్తున్నారు. అందుకు అభినందనీయులు.


హైదరాబాదు
18-1-1989

జి. వి. సుబ్రహ్మణ్యం.

## గమనిక

(1) ముఖ చిత్రం (టైటిల్)లో "రామకృష్ణారావు"కు బదులు "రామకృష్ణరావు" అనీ,

(2) "నివేదన"లో IX పుటలోని "అమృతంహరి ప్రసాదకులు" బదులు "ఆనందంహరి ప్రసాదకులు" అనీ సవరించి చదువ ప్రార్థితులు.



కీ. శే. డా॥ బాష్యం రామకృష్ణరావు

శ్రీః

# సౌన్దర్యలహరీ

అవతారిక : శ్రీ మచ్ఛంకర భగవత్పాదాచార్యులు "నమయ" అను చంద్రకళను శ్లోక శతముచే స్తుతించుచున్నారు.

శివః శక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం
నచే దేవం దేవో నఖలు కుశలః స్పందితు మపి ।
అతస్త్వామా రాధ్యాం హరి హర విరించా భిరపి
ప్రణన్తుం స్తోతుం వా కథ మకృత పుణ్యః ప్రభవతి ॥

శివుఁడున్ శక్తిసఁగూడి శక్తుఁడగు సృష్టింపంగ,
కాకున్న స్పందనే యోపఁడనకేనియున్ మెదలంగా?
అట్లౌట, నాభారతీ ధవ,
గౌరీపతి, మాధవాద్యమరవంద్యన్ నిన్ను,
ప్రాక్పుణ్య వైభవమార్జింపనివాని కంబరో ।
నుతింపన్ మ్రొక్కఁగన్ శక్యమే?

## 2

తనీయాంసం పాంసుం తవచరణ పంకేరుహ భవం
విరించి స్సంచిన్వ న్విరచయతి లోకాన వికలమ్ ।
వహత్యేనం శౌరిః కథమపి సహస్రేణ శిరసాం
హరః సంక్షుద్యైనం భజతి భసితోద్ధూళన విధిం ॥

అవ : 2-3 పద్యములలో శ్రీదేవి పాదరజము యొక్క మహిమ తెలుపబడుచున్నది.

వారిజసూతి నీచరణ వారిజసంభవపాంసులేశసం
భారముఁబూని, యీజగముఁ బ్రహ్మమొయిన్ రచియించు;
దానినే, శౌరి సహస్రశీర్షముల బ్రాంతతనెల్లఁ ధరించు;
మారసం హారియు మెత్తగా మెదిపి యుష్మయభస్మముగా
ధరించెడిన్.

## 3

అవిద్యానా మన్త స్తిమిరమిహిర ద్వీపనగరీ
జడానాం చైతన్య స్తబకమకరన్ద స్రుతిఝరీ ।
దరిద్రాణాం చిన్తామణి గుణనికా జన్మజలధౌ
నిమగ్నానాం దంష్ట్రా మురరిపు వరాహస్య భవతి ॥

[1]అది యజ్ఞానములోని చీకటుల సూర్యద్వీపసంతానమౌ ।
అదెమూఢాత్ములచేతన ప్రసవగుచ్ఛోఽసారమాకందమౌ: ।
అదెచింతామణియౌ దరిద్రులకుఁ బ్రాపై; జన్మపాథోధిన
య్యదినిర్మగ్నులనేలు నాదికిటిదంష్ట్రాంకూరమై యొప్పెడిన్ ॥

## 4

త్వదన్యః పాణిభ్యామభయ వరదో దైవతగణ
స్త్వమేకా నైవాసి ప్రకటితవరా భీత్యభినయా ।
భయాత్త్రాతుం దాతుం ఫలమపిచవాంఛా సమధికం
శరణ్యేలోకానాం తవహి చరణా వేవ నిపుణౌ.

అవ : శ్రీదేవి పాదముల మహిమ.

దేవతలన్యులెల్లరును దీవ్యవరాభయముద్రహస్తముల్;
నీవయొకర్తె వట్టి యభినీతవరాభయ హస్త గావు:
లోకా వళీభీతిఁ బాపి మదినర్థితవాంఛల కన్ననెక్కుడే
దేవి! యొసంగఁగాదె,
భవదీయ పదాబ్జయుగంబె మేటియై ॥

---

[1] అది: పై పద్యములోని భస్మము.

## 5

హరిస్త్వా మారాధ్య ప్రణతజన సౌభాగ్య జననీం
పురానారీ భూత్వా పురరిపుమపి క్షోభమనయత్ ।
స్మరోఽపి త్వాం నత్వా రతినయన లేహ్యేన వపుషా
మునీనామప్యన్తః ప్రభవతి హి మోహాయ [1]మహతాం ।

అవ : హరి యొక్కయు మన్మథుని యొక్కయు శక్తికి కారణము తెల్పుచున్నది.

హరిపూర్వంబు నినున్ భజించి, నతలోకైశ్వర్యసంధాయినీ! ।
పురసంహారిని క్షోభపెట్టెఁగద కాముగ్ధాంగనారూపుఁడై ; ।
స్మరుఁడున్ నిన్ను స్మరించి మ్రొక్కి రతివీక్షాస్వాద్యరూపంబుతో
పరమౌనీంద్రుల మోహపాశముంచే బంధింపశక్తుండగున్ ॥

## 6

ధనుః పౌష్పం మౌర్వీ మధుకరమయీ పంచ విశిఖాః
వసంతః సామంతో మలయమరుదాయోధనరథః ।
తథాఽప్యేకః సర్వం హిమగిరి సుతే కామపి కృపా-
మపాఙ్గాత్తే లబ్ధ్వా జగదిదమనఙ్గో విజయతే ॥

అవ : శ్రీదేవి ప్రసాదము వలన మన్మథుని మహిమ మరియు నతని అనంగ విద్యానైపుణ్య ప్రస్తావన.

---

[1] "జగతాం" అని పాఠాంతరము.

పువులేవిల్లట, నారితేటులట, తూపుల్ గల్గునైదంట,
బాల్యవసంతుండట మంత్రి, దక్షిణమరుత్తౌనంట పోరన్ రథం
బవనిన్ సర్వముదానసంగుడౌకడే యొగెల్చునెట్లౌ
భవద్దివ్యకారుణ్యకటాక్షముల్ గనకయే శ్రీశీతశైలాత్మజా ॥౬

## 7

కణత్ కాంచీదామా కరికలభ కుంభ స్తననతా
పరిక్షీణా మధ్యే పరిణత శరచ్చంద్రవదనా ।
ధనుర్బాణాన్ పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తాదాస్తాం నః పురమథితురాహోపురుషికా ॥

అవ : మణిపూరంలో గల శ్రీదేవి యొక్క స్తుతి.

క్వణదంచన్మణికాంచియై, కలభకుంభాభ స్తనానమ్రయై,
యణుమధ్యాంచితయౌచు, శారదశశాంకాస్యోష్టు రాణింపగా
సృణి, బాణాసన, బాణ, పాశకరయై, శ్రీశంభ్వహంకారరూ
పిణియౌ దేవిభవాని, మాయెదుట దీప్తిన్ ప్రీతితో నిల్చుతన్.

## 8

సుధా సింధోర్మధ్యే సురవిటపివాటీ పరివృతే
మణిద్వీపే నీపోపవనవతి చిన్తామణిగృహే ॥

శివాకారే మంచే పరమశివపర్యంక నిలయాం
భజన్తిత్వాం ధన్యాః కతిచనచిదానందలహరీం ॥

అవ : మహేశ్వరుని మందిరములో త్రికోణ రూపమగు తల్పముననున్న శ్రీదేవి.

పీయూషాంబుధిమధ్య దేవతరు సంవీతంబునై యొప్పు,
సుశ్రేయంబౌమణిదీవి, [1]నీపవనికాచింతామణీ గేహమం
దాయోగీశ్వరపీఠమందు, శివపర్యంకస్థపై యున్ననిన్
శ్రేయోదాయిని, చిత్సుమోదలహరిన్, సేవింత్రు ధన్యాత్ములే.

## 9

మహీం మూలాధారే కమపిమణిపూరే హుతవహం
స్థితం స్వాధిష్ఠానే హృది మరుతమాకాశముపరి ।
మనోఽపి భ్రూమధ్యే సకలమపి భిత్వాకుల పథం
సహస్రారే పద్మేసహరహసి పత్యావిహరసి ॥

అవ : మూలాధారము మొదలు సహస్రారము వరకు గల చక్రములందున్న శ్రీదేవి వర్ణన.

మొదటమూలాధార ముఖ్య చక్రంబునం
దలఘు పృథ్వీతత్వమధిగమించి,
మణిపూర చక్రమందడగిన జలతత్త్వ
మును దాటి, స్వాధిష్ఠమున వెలుంగు

---

[1] కడిమి చెట్ల వనము.

నగ్నితత్త్వముదాకి యవలవనాహత
    వలయస్థ పవనతత్త్వమునుగడచి
యా పైవిశుద్ధారయందు వియత్తత్త్వ
    మును, నాజ్ఞయన్ చక్రమున మనస్సు

తత్త్వమును మించి యవలీలఁదల్లి! నీవు
సకలకులపథముసుఁ జీల్చి శంభుఁజేరి,
యంసహస్రార[1] పద్మ చక్రాంతరమునఁ
నతిరహస్యన విహరింతువతని తోడ.

## 10

సుధాధారాసారై శ్చరణ యుగళా న్తర్విగళితై ।
ప్రపంచం సించన్తీ పునరపి రసామ్నాయమహసః ।
అవాప్యస్వాం భూమిం భుజగనిభమధ్యుష్టవలయం
స్వమాత్మానం కృత్వా స్వపిషికులకుండే కుహరిణి ॥

అవ : కుండలినీ శక్తి వర్ణితము.

చరణాబ్జద్వయ నిస్సృతంబగు సుధాసారంబుచే నాడికా[2]
సరణిన్ సేచనమాచరించి,
కళాట్యందీప్తి స్వస్థానమౌ ధరణిఁజేరి

---

[1] సహస్రదళ కమలము.

[2] 72000 నాడులు. (ప్రాణాయామపరంగా నాడులు మూడు: ఇడ, పింగళ, సుషుమ్న)

నిజోరగాకృతిని నాధారాఖ్య చక్రంబులో
మఱలన్ జుట్టుచు నిద్రపోవుదు,
సుషుమ్నామూలకుండంబునన్.

## 11

చతుర్భిః శ్రీ కంఠైః శివయువతిభిః పంచభిరపి
ప్రభిన్నాభిః శంభోర్నవభిరపి మూలప్రకృతిభిః ।
చతుశ్చత్వారింశద్వసుదళకలా శ్రత్రివలయ
త్రిరేఖాభిః సార్ధంతవ శరణ కోణాః పరిణతాః ॥

అవ : శ్రీ[1] చక్ర వర్ణన.

శివచక్రములునాలుగవి గాక వేఱైన
శివశక్తిచక్రముల్ చెలఁగనైదు
మూలప్రకృతులు తొమ్మిదులుగా నీయింట
వెల్గుచుండును వేయువేలుగాగ

[1] శ్రీ చక్రము 44 అంచులు గలది. శ్రీచక్రము త్రికోణాష్టకోణ దశకోణ ద్వయ చతుర్దశకోణములనియెడు 5 శక్తి చక్రముల చేతను, బిందువు అష్టదళము షోడశదళము చతురశ్రము అను 4 శివశక్తులతో నవచక్రాత్మకమై శివశక్త్యుభయరూపముగా వెలయు చుండునని తాత్పర్యము.

నెనిమిదిదళముల నెనగు పద్మంబొండు
పదునారు దళముల పద్మమొండు
మూడువలయములున్ మూడురేఖలుఁగూడ
బిందువుతోఁగూడి విస్తరిల్ల

శివుఁడుశక్తియుఁగూడిన చిద్విలాస
మందిరమ్మైన నీమహామహితచక్ర
వలయరేఖల బిందువుఁగలిపి చూడ
నలువదియు నాలుగంచుల నలరునంట!

## 12

త్వదీయం సౌన్దర్యం తుహినగిరికన్యే తులయితుం
కవీన్ద్రాః కల్పన్తే కథమపి విరించి ప్రభృతయః
యదాలోకౌత్సుక్యాదమరలలనా యాన్తి మనసా
తపోభిర్దుష్ప్రాపామపి గిరిశసాయుజ్య పదవీమ్ ॥

అవ : శ్రీదేవి నిస్తుల సౌందర్యము.

కమలభవాదులౌ కవులు కల్పన లెట్టులొ చేసిచూచినన్,
హిమగిరికన్య! నీచెలువమెవ్వరితో సరిపోల్పనేర, రా
యమర లలామలే తమకు నందని యందము జూడఁగోరి, సం
యముల శిలక్ష్యమౌ శివ సమైక్యత గాంతురు మానసంబులన్,

## 13

నరం వర్షీయాంసం నయన విరసం నర్మసు జడం
తవాపాంగా లోకే పతితమనుధావంతి శతశః
గలద్వేణీ బంధాః కుచ కలశ విస్రస్త సిచయా
హఠాత్త్రుట్యత్కాంచ్యో విగలితదుకూలా యువతయః ॥

అవ : శ్రీదేవి కటాక్షఫలము సూచింపబడుచున్నది.

ముదుసలియైన, గ్రుడ్డను మోటయునన్.
వికృతస్వరూపుడై పొరలిన,
నీ కటాక్షమును బొందినవానిని వేంజవ్వనుల్
మొకమున వెంటనంబడరు మోహమదంబున, గొప్పుజార,
పయ్యెదలుమజార, గాంచితెగ,
నెంచకా కోకలు వీడిపోవగన్!

## 14

క్షితౌ షట్పంచాశద్ద్వి సమధిక పంచాశదుదకే
హుతాశే ద్వాషష్టిశ్చతురధిక పంచాశదనిలే ।
దివిద్విః షట్త్రింశన్మనసి చ చతుః షష్టిరితియే
మయూఖాస్తేషా మప్యుపరి తవ పాదాంబుజయుగమ్ ॥

అవ : శ్రీదేవి పాదామ్బుజయుగము వర్ణితము.

పృథమితత్త్వమ్మున( బొరసునే(బదియారు,
నుండునే(బది రెండు నుదకమునను,

నరువదిరెండుండు నగ్నితత్త్వమునందు(,
బవనమందుండునే(బదియునాల్గు,
దివితత్త్వమున దెబ్బదియురెండునుండును;
ఆరువదినాల్గుంతు స్స్వాంతమందు,
ఆధార, మణిపూర, స్వాధిష్ఠములు, ననా
హత విశుద్ధాఽ జ్ఞలౌనారు చక్ర

ములను వహ్న్యర్క చంద్రులు మువురుగలసి
కల్పి ప్రసరింత్రు కిరణ సంఘాతములను
వానిపైనుండు[1] బైందవస్థానమందు
నీదుపాదాబ్జయుగమంబ! నిలిచియుండు

## 15

శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుతజటా జూట మకుటాం
వరత్రా సత్రాణ స్ఫటిక ఘుటికా పుస్తకకరాం ।
సకృన్నత్వా నత్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీరద్రాక్షా మధురిమధురీణాః ఫణితయః ॥

అవ. శ్రీదేవిని నమస్కరించిన కవులకు గలుగు ఫలములు.

---

[1] సహస్రారమందు చంద్రబింబమువలెనుండు బైందవమనునమృత సముద్రమున

శరదిందు ప్రభశుభ్రవై, వరిలసచ్చంద్రాంకమూర్ధాగ్రవై,
వరదానాభయముద్రలన్ స్ఫటికజపస్రాలయున్ బుస్తకం
బురుహస్తంబుల భూషలై వెలుఁగు
నిన్నొక్కప్పుడేని ప్రొక్కిన, ధరమేపొందదుధాటికన్
మధుపయోద్రాక్షలకిరుచోక్తులన్?

## 16

కవీన్ద్రాణాం చేతః కమలవన బాలాతపరుచిం
భజన్తే యే సన్తః కతిచిదరుణా మేవ భవతీమ్ ।
విరిఞ్చి ప్రేయస్యాస్తరుణ తరశృఙ్గార లహరీ
గభీరాభిర్వాగ్భిర్విదధతి సతాం రఞ్జనమమీ ॥

అవ : శ్రీదేవి - కవీంద్రులు.

సరసకవీంద్ర చిత్త జలజాతవనిన్ బులకింపు
బాలభాస్కరరుచిఁ బింపునిన్నరుణగా మదినెంచి
భజింత్రుకొందరా సరసులె,
వాక్పతితరుణ సార గభీర రసాత్మ, మాధురీ
ధురులగు వాక్కులన్
బుధులు సంతసమొందగ జేతురెప్పుడున్.

## 17

సవిత్రీభిర్వాచాం శశిమణి శిలా భంగరుచిభి
ర్వశిన్యాద్యాభిస్త్వాం సహజనని సంచిన్తయతియః
సకర్తాకావ్యానాం భవతిమహతాం భంగిరుచిభి
ర్వచోభిర్వాగ్దేవీవదన కమలామోద మధురైః ॥

అవ : శ్రీదేవి అనుగ్రహపాత్రుడైన కవియొక్క ప్రతిభ.

శశికాంతోపల-భంగకాంతులయి వాచామాతలై యొప్పు నా
వశినీద్యాదిగ శక్తులన్ గలుగునిన్ భావించు ధన్యాళికిన్
వశమై వర్తిలెడిన్ మహాకవి వచోవైదగ్ధ్యముల్; కావ్యముల్
యశముంగాంచును, వాక్సతీవదన దివ్యామోదక ప్రోక్షులన్.

## 18

తనుచ్ఛాయాభిస్తే తరుణతరణి శ్రీసరణిభి
ర్దివం సర్వాముర్వీమరుణిమ నిమగ్నాం స్మరతియః
భవన్త్యస్యత్రస్యద్వనహరిణ శాలీననయనాః
సహోర్వశ్యా వశ్యాః కతికతినగీర్వాణగణికాః

అవ : శ్రీదేవి అనుగ్రహముచే అప్సరాంగనలు వశమగుట.

తరుణాదిత్యవిభాసిభంబులగు త్వద్దివ్యాంగసంఛాయలన్
ధరణీవ్యోమము లెఱ్ఱనై వెలయుటన్ ధ్యానించి, భావించి:

ఎల స్మరియింపఁగలవానిగెల్తురిల
త్రస్యద్వన్యసారంగ సుందరనేత్రల్
సురవేశ్యలూర్వశి మొదల్ కామెందరతో వశ్యలై.

## 19

ముఖం బిన్దుం కృత్వా కుచయుగ మధ స్తస్య తదధో
హరార్ధం ధ్యాయేద్యో హరమహిషితే మన్మథకలామ్ ।
ససద్యః సంక్షోభం నయతి వనితా ఇత్యతిలఘు
త్రిలోకీమప్యాశు భ్రమయతి రవీన్దు స్తనయుగామ్ ॥

ఆవ : శ్రీదేవి ముల్లోకములను మోహింపజేయుట.

బిందువుగానర్చి సీ మొగము; పీనకుచద్వయుదానిక్రింద;
ఆ క్రిందహరార్ధముంచి;[1]
యిటఁత్రీతిగ మన్మథబీజమాల సేయుందగువాడు,
సుందరులనందఱ క్షోభఁజేయుటెంత!
సూర్యేందుకుచత్రిలోకముల నెల్లభ్రమింపగఁ జేయుఁజాలఁడే!!

[1] శక్తిరూపమగు త్రికోణము.

## 20

కిరన్తీమంగేభ్యః కిరణనికురుమ్బామృతరసం
హృది త్వామాధత్తే హిమకరశిలామూర్తిమివ యః ।
స సర్పాణాం దర్పం శమయతి శకున్తాధిప ఇవ
జ్వరప్లుష్టాన్ దృష్ట్యా సుఖయతి సుధాధారసిరయా

అవ: శ్రీదేవిని హృదయమున ధ్యానించి హృదయమున నిలుపుకొన్నవారు సర్పములను జ్వరాదులను పరిహరించుదురనుట.

సకలాంగములఁ గాంతిపుంజము సుధాసారంబు వర్షించు
చంద్రకలాకాంత శిలాస్వరూపమునసిఁ దానాత్మలో నిల్పు
సాధకుఁడా తార్క్ష్యుని సర్పదర్పదళనా దక్షత్వముం బొందుచుఁ
సుకమిచ్చుఁ జ్వరజుష్టులౌ జనులకుఁ జూడ్కుల్ సుధానాడులై.

## 21

తటిల్లేఖాతన్వీం తపనశశివైశ్వానరమయీం
నిషణ్ణాం షణ్ణామప్యుపరి కమలానాం తవకలాం ।
మహాపద్మాటవ్యాం మృదితమలమాయేన మనసా
మహాన్తః పశ్యన్తో దధతి పర[1]మాహ్లాదలహరీమ్ ॥

అవ: శ్రీదేవి కళను ధ్యానించిన వారు మహదానందప్రవాహమున నోలలాడుదురనుట.

---

[1] "పరమానంద" అని పాఠాంతరము.

తటిదాకారత సూక్ష్మమై వెలసి
శీతాంశ్వర్క వహ్నిప్రభాపటలికా నిండుచు,
ఆఱు చక్రములపైఁ బద్మాటవీస్థానవౌదట!
నీదివ్యకళన్ మహామలినమాయాతీతచిత్తంబులన్
స్ఫుటదృష్టిన్ గనుయోగులొందుదురు సంపూర్ణ
ప్రమోదంబులన్.

## 22

భవాని! త్వం దాసే మయి వితర దృష్టిం సకరుణా-
మితి స్తోతుం వాంఛన్ కథయతి భవాని త్వమితి యః ।
తదైవ త్వం తస్మై దిశసి నిజసాయుజ్య పదవీం
ముకున్ద బ్రహ్మేన్ద్ర స్ఫుటమకుట నీరాజిత పదామ్ ॥

ఫల : శ్రీదేవీ సాయుజ్య ఫలము.

“గిరిజా! నన్నుపతోదయానుని విలోకింపమ్మటీ” యంచునే
సముత్కంఠత వేడనెంచి,
“గిరిజా! నన్ను” నంచనన్; వెంటనే
హరి, వాగీశ, సురేశ శీర్షమకుట వ్యావిద్ధ
రత్నప్రభా కరనీరాజిత
పాదపద్మములనైక్యమ్ముగన్ ప్రసాదింపవే?

## 23

త్వయా హృత్వా వామం వపురపరితృప్తేన మనసా
శరీరార్ధం శంభోరపరమపి శంకే హృతమభూత్।
యదేతత్త్వద్రూపం సకలమరుణాభం త్రినయనం
కుచాభ్యామానమ్రం కుటిలశశిచూడాలమకుటమ్ ॥

అవ : శ్రీదేవి శివుని శరీరమునపహరించుట.

"ఎడమసగంబు మున్నెహరియించితి శంభుని మేన;
నావయున్ గుడిసగమున్ హరించితివా కోరికతీరక?"
యంచు శంకతో నడిగెద;
సిందూరపు టరుణాభము, కన్నులుమూడు, నాదటన్
గడుపువ భారనమ్రతయు;
గొనశశాంక కిరీటమొందుటన్!

## 24

జగత్సూతే ధాతా హరిరవతి రుద్రః క్షపయతే
తిరస్కుర్వన్నేతత్స్వమపి వపురీశ స్తిరయతి
సదా పూర్వః సర్వం తదిదమను గృహ్ణాతి చ శివ-
స్తవాజ్ఞామాలంబ్య క్షణచలితయోర్భ్రూలతికయోః ॥

అవ : శ్రీదేవి కటాక్షవీక్షణముల మహిమ.

సలుప సృజించులోకము, జనార్దనుడర్మిలిఁబ్రోచు, నాశమున్
సలుపహరుండు;
నీ త్రితయము సత్వతిరస్కృతిఁ జేసి యీశుడా
వలఁదనమేను గప్పుదరవర్తింఁజేసి,
సదాశివత్వమున్ గలిగి సృజించుఁ గ్రమ్మఱ జగంబుల
నీకనుబొమ్మసన్నలన్.

## 25

త్రయాణాం దేవానాం త్రిగుణ జనితానాం తవ శివే
భవేత్పూజా పూజా తవచరణయో ర్యావిరచితా ।
తథాహి త్వత్పాదోద్వహన మణిపీఠస్య నికటే
స్థితా హ్యేతే శశ్వన్ముకుళిత కరోత్తంస మకుటాః ॥

అవ : శ్రీదేవి పాదపూజ

భగవతి! నీపదాబ్జముల భక్తినొనర్చెడి పూజలే భవ
త్త్రిగుణజాల త్రిమూర్తులొనరించెడిపూజ; లదెట్టులన్న, నీ
మొగసలఁబాద పీఠికత హోములపైన ఘటించియంజలుల్
పగలును రాత్రిమ్రొక్కుచుఁ ప్రశస్తముగా వసియించుచుం
గొల్తురే?

## 26

విరిఞ్చిః పంచత్వం వ్రజతి హరిరాప్నోతి విరతిం
వినాశం కీనాశో భజతి ధనదో యాతి నిధనం ।
వితంద్రీమాహేంద్రీ వితతిరపి సమ్మీలితదృశా
మహాసంహారేఽస్మిన్ విహరతి సతి త్వత్పతిరసౌ ॥

అవ మహాప్రళయమున బ్రహ్మాదులు లయించుచుండగా
శ్రీదేవి భర్త ఈ మహా సంహారములో విహరించుట

విధియుం జావొందఁ బరిరింబి, విష్ణువయోఽర్థిఁ లీనుడై యుండగా,
నంకీనాశుడు నాశమొంద, ధనదుండంతందంగ నైధన్యముఁ,
కంగన్ జిత్తముల్ల దేవవితతుల్ గన్మూతలంబొంద,
నిశ్చలుడై నీపతియాడుచుండుగదా! యా సంహారమందో సతీ!

## 27

జపో జల్పః శిల్పం సకలమపి ముద్రావిరచనా
గతిః ప్రాదక్షిణ్యక్రమణమశనాద్యాహుతివిధిః ।
ప్రణామః సంవేశః సుఖమఖిలమాత్మార్పణదృశా
సపర్యాపర్యాయస్తవ భవతు యన్మే విలసితమ్ ॥

అవ : త్రికరణశుద్ధిగా, ఆత్మార్పణ బుద్ధితో చేసిన శ్రీదేవి పూజయే పూజ.

నాజల్పమ్ము జపమ్ము, శిల్పములగున్ నాహస్తముద్రాకృతుల్,
నాజమ్యానదశల్ పరిక్రమలు, నాసాపాట్లు, హోమక్రియల్
నేఁజారిన్ భువిఁబొర్లుటల్ ప్రణతులౌ;
నీకైనయాత్మార్పణల్ పూజల్ గావె?
సమస్త సౌఖ్యములు సంపూర్ణంబు లౌనీయెడన్.

## 28

సుధా మప్యాస్వాద్య ప్రతిభయజరామృత్యుహరిణీం
విపద్యన్తే విశ్వేవిధిశతమఖాద్యాదివిషదః ।।
కరాళం యత్ క్ష్వేళంకబళితవతః కాలకలనా
న శంభో స్తన్మూలం తవజననితాటంక మహిమా ॥

అవ : శ్రీదేవి యొక్క తాటంక మహిమ.

భయద రుజా జరామరణ భంజనమౌ నమృతంబు త్రావియున్
లయమునుబొందుచుందురఖిలాబ్జజసురాధిపముఖ్య దేవతల్.
ప్రియముగఁగాలకూటమున్ మ్రింగియు. నీమగఁడొక్కఁడేఁగరా
లయమునుఁగెల్చు, నీమణివిలాసితకుండలకాంతిశక్తిచే!

## 29

కిరీటం వైరించం పరిహర పురః కైటభ భిదః
కఠోరే కోటీరే స్ఖలసి జహి జంభారిమకుటమ్ ।
ప్రణమ్రేష్వేతేషు ప్రసభముపయాతస్య భవనం
భవస్యాభ్యుత్థానే తవ పరిజనోక్తిర్విజయతే ॥

అవ : పరమ శివుడు వచ్చునప్పుడు శ్రీదేవి చెలులు వెంటరా, నెదుర్కొనబోవుట వర్ణితము.

"తొలఁగఁ బొమ్మిక బ్రహ్మకిరీటము;
మ్రాత్రోవఁ గఠోరాగ్రమౌ
జలజాక్షుకిరీటముండెఁ గనుమా, తాఁకున్ బదం; బింద్రునౌ
దలమాణిక్యకిరీట
మంచు చెలులు దాటింతురని మ్రొక్కువారల,
శంభుండిటు చేర నీవెదురుగాఁ జేరన్ బోవుచుండన్ వెనన్.

## 30

స్వదేహోద్భూతాభిర్ఘృణిభి రణిమాద్యాభిరభితో
నిషేవ్యే నిత్యే త్వామహమితి సదా [illegible]
కిమాశ్చర్యం తస్య త్రినయన [illegible]
మహా సంవర్తాగ్నిర్విరచయతి నీ[illegible]

ACC. No. 541

అవ నిత్యరూపంగు శ్రీదేవిని తాదాత్మ్యము తోడ నిరంతరము ధ్యానించేవానికి ప్రళయాగ్ని కూడ హారతి వలె గనుపట్టునట

స్ఫురదుడు దేహాంతులగు ఋద్ధమువౌనణిమాది శక్తులన్
పరివృతవై ననిస్నేహము
శక్తినిఁ దానుగనెంచుచుండు నేనరుడు,
మహాభాగ్యముఁ ద్రుణంబని యెంచిన యట్టివాని
కద్భుతమగునే లయాగ్నియును
బోలగ పూజలలోని హారతిన్?

## 31

చతుఃషష్ట్యా తంత్రై స్సకలమతి సంధాయ భువనం
స్థిత స్తత్తత్సిద్ధి ప్రసవపరతన్త్రైః పశుపతిః
పున స్త్వన్నిర్బన్ధా దఖిల పురుషార్థైక ఘటనా
స్వతన్త్రం తే తన్త్రం క్షితితలమవాతీతరదిదమ్ ॥

అవ శ్రీదేవి 'తంత్రము' గురించి చెప్పబడుచున్నది

అరువదినాల్గు తంత్రముల నందర కన్నియభీష్ట సిద్ధులన్
తనరగనిచ్చు పానీరసుదాడి, జగంబును మోసగించి,
దుశ్చరిమురకుంతె, నీబలిమి సర్వపుమర్థములన్ ఘటించ
నేర్పరియగు నీ స్వతంత్రమగు పావన తంత్రముదింపె నుర్విపై

## 32

శివః శక్తిః కామః క్షితిరథ రవిః శీతకిరణః
స్మరో హంసః శక్రస్తదను చ పరామారహరయః ।
అమీ హృల్లేఖాభి స్తిసృభి రవసానేషు ఘటితా
భజన్తే వర్ణాస్తే తవ జనని నామావయవతామ్ ॥

అవ : శ్రీదేవీ మంత్రము 32-33 పద్యములలో ప్రవచింప బడుచున్నది.

శివశక్తి స్మరభూములన్ నిలిపి,
ఆ చిత్రాంశు శీతాంశు
హృద్భవ సూర్యేంద్రుల, హిమ్మటన్ గలిపి,
ఆపైనిన్ పరామార మాధవులన్ జేరిచి,
మూటికిన్ గొనల సంధానింపహృల్లేఖలన్,
భవదాఖ్యావయవత్వమొందు, జననీ! వర్ణమ్ములివ్వన్నియున్.

## 33

స్మరంయోనిం లక్ష్మీం త్రితయమిదమాదౌ తవమనో
ర్నిధాయైకే నిత్యే నిరవధిమహాభోగరసికాః ।
భజన్తి త్వాం చిన్తామణిగుణ నిబద్ధాక్షవలయాః
శివాగ్నౌ జుహ్వన్తః సురభిఘృతధారా హుతిశతైః ॥

నిరతాశేషసుఖైకయుక్త సమ[1]యుల్ నీ మంత్రమందాదిలో
స్మరబీజంబును యోని బీజమును పద్మాబీజమున్ నిల్పి,
నిన్ వరచింతామణీ మాలికా ఆవరితన్ వక్షాః ధ్యానింతురుం
గిరిజా! కామధుగాజ్యధారల శివాగ్నిన్ వ్రేల్చుచున్ గొల్తురే॥

## 34

శరీరం త్వం శంభోః శశిమిహిర వక్షోరుహయుగం
తవాత్మానం మన్యే భగవతి నవాత్మాన మనఘం ।
అతశ్శేషశ్శేషీ త్యయముభయసాధారణతయా
స్థితః సమ్బన్ధో వాంసమరస పరానంద పరయోః।

అవ సమయాచార మతమునకు గానంచీని రెండు విధము లగు కౌలమతమును పూర్వము ఉత్తరమను భేదముచే, పూర్వ కౌల మతము చెప్పబడుచున్నది

రవిచంద్రుల్ కుచయుగ్మమైతనరగా
రాజింతువీవాసదా శివదేహంబుల,
నీ శరీరమయి భాసిల్లున్ శివుండట్లై,
భైరవుడౌ మీ యెడశేష శేషియనసారస్యంబు సామాన్య
వైభవమై రాజిలుగాదె!
మీరిరువురున్ భావింపవేర్వేరటే?

---

1 సమయాచారులు

## 35

మనస్త్వం వ్యోమత్వం మరుదసి మరుత్సారథిరసి
త్వమాపస్త్వం భూమిస్త్వయి పరిణతాయాం నహిపరం ।
త్వమేవస్వాత్మానం పరిణమయితుం విశ్వవపుషా
చిదానన్దాకారం శివయువతి భావేన బిభృషే ॥

అవ : ఉత్తర కౌంపతము.

నీవే మానసమై, నభోంగణమునై, నీవగ్నివై, వాయువై
నీవే నీరయి, భూమివై సకలమున్ నీయాత్మ రూపాత్మమున్
గావింపన్ పరిణేపుచేయు,
జగదాకారంబు తోనైక్యతా భావం బొంద, దలంతువీశ్వరి!
సుఖప్రానంద చిద్రూపమున్.

## 36

తవాజ్ఞా చక్రస్థం తపన శశికోటి ద్యుతి ధరం
పరం శమ్భుం వన్దే పరిమిలిత పార్శ్వం పరచితా ।
యమారాధ్యన్ భక్త్యా రవిశశి శుచీనా మవిషయే
నిరాలోకేఽలోకే నివసతిహి భాలోకభువనే ॥

అవ : ఆజ్ఞాచక్ర మహిమ.

రవి సోమానల కాంతిపుంజములు చేరన్ లేని
భాలోక మందవలోకింపగరాని
చంద్రికంలోకావాన మేదేవునిన్
సవిధిన్ గొల్వగఁగల్గు భద్రుండను,
నా చంద్రార్కకోటిద్యుతిన్
భవదాజ్ఞావలయస్థునికు, పరచిత్పాదృశ్యున్ శివున్ గొల్చెదన్.

## 37

విశుద్ధౌతేశుద్ధ స్ఫటిక విశదం వ్యోమజనకం
శివం సేవే దేవీమపి శివసమానవ్యవసితామ్ ।
యయోః కాంత్యాయాన్త్యాః శశికిరణ సారూప్యసరణే
ర్విధూతాన్తర్ధ్వాన్తా విలసతి చకోరీవ జగతీ ॥

అవ : విశుద్ధ చక్ర మహిమ.

అమలస్ఫాటికకాంతి వెల్గుచు విశుద్ధాబ్జమ్మునందుండి
వ్యోమముఁ గల్పించెడియాతుఁ దత్సమవసన్ మాతన్
నినున్ గొల్చెదన్;
వములాపి యుభయాంగరాగ శశిభాస్వత్కాంతులన్
వెల్గెడున్
విమలంబై జగమెల్ల జక్కవగతిన్ వీడంగలోఁ జీకటుల్.

## 38

సముస్మీలత్సం విత్కమల మకరన్దైకరసికం
భజేహంసద్వంద్వం కిమపి మహతాం మానసచరమ్ ।
యదాలాపా దష్టా దశ గుణితవిద్యా పరిణతిః
యదాదత్తే దోషాద్గుణ మఖిలం మద్భ్యః పయఇవ ॥

అవ అనాహత చక్ర మహిమ

ఏ మిథునంపు పల్కు పదునెన్మిది విద్యల సారమౌనొ,
యా భూమి జలంబులన్ పయను పోలిక
దోసమునుంగుణంబు దా
నేమిథునంబెడల్చునో,
వివేక సరోజమరంద విత్తులౌ
యా ముని మానసాగ్రచరహంసయుగమ్మును గొల్తు భక్తి పై

## 39

తవస్వాధిష్ఠానే హుత వహ మధిష్ఠాయ నిరతం ।
తమీడే సంవర్తం జనని మహతీంతాంచ సమయాం ।
యదాలోకే లోకాన్దహతి మహతిక్రోధకలితే
దయార్ద్రాయా దృష్టిః శిశిరముపచారం రచయతి ॥

అవ : స్వాధిష్ఠాన చక్ర మహిమ.

క్రోధోద్రిక్తములైన యే దృశలు నీ క్షోణిన్ దహించవన్
గృపన్ సాధించున్ శీతోపచారమునా నే సమ్యగ్దయాదృష్టి:
యా స్వాధిష్ఠానము నందు వెల్గెడి మహా సంవర్త రూపేశ్వరున్
మాధుర్యమ్మొలికించు నా సమయయున్ మహేశ్వరిన్ గొల్చెదన్

## 40

తటిత్వన్తం శక్త్యా తిమిరపరిపన్థి స్ఫురణయా
స్ఫురన్నానా రత్నాభరణ పరిణద్ధేన్ద్ర ధనుషమ్ ।
తవశ్యామం మేఘంకమపి మణిపూరైకశరణం
నిషేవే వర్షన్తం హరమిహిరతప్తం త్రిభువనమ్ ॥

అవ : మణిపూర చక్ర మహిమ.

వరమణి పూరచక్రమున వర్తిలుచున్ తిమిరప్రతారణో
ద్ధురతటిదాభశక్తిగని, తోడుగరత్న విభూషితాంగ
శక్రరుచిరచాపమున్ గలిగి, క్రాగి
హరాగ్నిఁ దపించు లోకమున్
విరియగ వర్షమున్ గురియు వేల్పునదౌ శివమేఘు గొల్చెదన్.

## 41

తవాధారే మూలే సహ సమయయా లాస్యపరయా
నవాత్మానం మన్యే నవరసమహాతాండవనటమ్ ।
ఉభాభ్యామేతాభ్యాముదయవిధిముద్దిశ్య దయయా
సనాథాభ్యాం జజ్ఞే జనకజననీమజ్జగదిదమ్ ॥

అవ : మూలాధార చక్ర వివరణ.

మూలాధారమునన్ నటనపరమౌ మూర్తిన్ కళన్‌గూడి,
చిద్విలాసతాండవలోలుడౌ నవరసాఢ్యుడై కదిత్తున్, శివున్,
కాలాధిష్ఠితు, భైరవున్ దలంతు;
ఉత్పాద్యతన్ లోకముల్
పాలింపన్ ఏతలైన పేరుగల దాంపత్యంబు నెంతున్ సతిన్.

## 42

గతైర్మాణిక్యత్వం గగనమణిభిస్సాంద్రఘటితం
కిరీటం తే హైమం హిమగిరిసుతే కీర్తయతి యః ।
స నీడేయచ్ఛాయాచ్ఛురణశబలం చంద్రశకలం
ధనుః శౌనాసీరం కిమితి న నిబధ్నాతి ధిషణామ్ ॥

అవ: శ్రీదేవి కిరీట వర్ణన.

దినమణిపుంజమున్ మణులతీరున(జెక్కి ఘటించినట్టి
నీ కనకకిరీటమున్ సొగసుగా వినుతించినవారు తత్ప్రభల్ గని,
వలువన్నెలీను శశిఖండమును నింద్రధనుస్సటన్నయూ
హను గొనకుండ నుందురెటులమ్మ
హిమాచలకన్యకా మణీ!

## 43

ధునోతు ధ్వాంతం నస్తులిత దళితేందీవరవనం
ఘనస్నిగ్ధ శ్లక్ష్ణం చికురనికురుంబం తవ శివే।
యదీయం సౌరభ్యం సహజ ముపలబ్ధుం సుమనసో
వసన్త్యస్మిన్మన్యే వలమథన వాటీ విటపినామ్॥

అవ: శ్రీదేవి కేశపాశముల వర్ణన.

బలభిత్సుందరనందనో పవన కల్పక్ష్మాజపుష్పవ్రజమ్ములు
నీమంజుల కేశ పాశ సహజామోదమ్ముకై చేరు, నా
లలితస్నిగ్ధ మసీమ సాంద్రతర సల్లావణ్యమై లోచనీ
దళితేందీవర కేశపాశమది మా ధ్వాంతమ్ము చెండాడుతన్.

## 44

తనోతు క్షేమం న స్తవ వదన సౌన్దర్యలహరీ
పరీవాహ స్రోతస్సరణిరివ సీమన్త సరణిః ।
వహన్తీ సిన్దూరం ప్రబల కబరీ భార తిమిర
ద్విషాం బృన్దైర్బన్దీకృతమివ నవీనార్క కిరణమ్ ॥

అవ : శ్రీదేవి సీమంత వర్ణన-

పలిమంపట్టి ! నీకురులు వాలెడి చీకటి మూకలొచ్చు,
కొత్తుం బెరబట్టి తీస్కొనవ రాయుణ బంధుమయూఖవాయునన్
గులికెడి చెందిరంబెసగ, గోమలి మానగు మోము సోయగం
బొలికెడి వల్లి హ్రాంసగ నొప్పుదు, మాకు శుభంబులిచ్చురన్.

## 45

అరాలైస్స్వాభావ్యాదళికలభ సశ్రీభిరలకైః
పరీతంతే వక్త్రం పరిహసతి పఙ్కేరుహరుచిమ్ ।
దరస్మేరే యస్మిన్ దశన రుచి కిఞ్జల్క రుచిరే
సుగన్ధౌ మాద్యన్తి స్మరదహన చక్షుర్మధులిహః ॥

అవ : శ్రీదేవి ముఖ వర్ణన.

దరహాసాంచితదంతకేసర రుచిరా దభ్రాంతి
సౌగంధ్యనిర్భరమౌ
నీ ముఖ బింబమా స్మరహరవ్యాలోలదృగ్వల్లరిన్
మరులన్గొల్పుచు,
నైజమౌనటి లతన్ మాకొన్నపోలంబవి
స్ఫురణాగ్రమ్ములు ముంగురుల్ మువర, నవ్వున్
లక్ష్మసౌందర్యమున్.

## 46

లలాటం లావణ్యద్యుతి విమలమాభాతి తవయత్
ద్వితీయం తన్మన్యే మకుట ఘటితం చన్ద్రశకలమ్ ।
విపర్యా సన్యాసా దుభయమపి సంభూయ చమిథః
సుధాలేపస్యూతిః పరిణమతి రాకాహిమకరః ॥

అవ : శ్రీదేవి ఫాలభాగ వర్ణన.

లావణ్యద్యుతి లీను నీ విమల ఫాల భ్రాజమౌ భోగమో
దేవీ! త్వన్మకుటాగ్ర చంద్రకళతో దీటౌ ద్వితీయంబుగన్
భావింపన్, దలక్రిందుగా నతికియా భాగాలు రెండొక్కటే
గావింపన్నమృతంబు పూత గల రాకా చంద్రబింబంబగున్ ॥

## 47

భ్రువౌ భుగ్నే కించిద్భువన భయభంగ వ్యసనిని
త్వదీయే నేత్రాభ్యాం మధుకరరుచిభ్యాం ధృతగుణమ్ ।
ధనుర్మన్యే సవ్యేతరకర గృహీతం రతిపతేః
ప్రకోష్ఠే ముష్టౌ చ స్థగయతి నిగూఢాంతరముమే ॥

అవ : శ్రీదేవి కనుబొమల వర్ణన.

జననీ! జగంబు భీతిని నశ్రమముగాపగ, వంగినట్టి
నీ కనుబొమవిల్లునౌ భ్రమరకాంతములౌ కనుదోయి త్రాటచే,
గొనకొని కట్టి
మన్మథుడు గూర్పుగ దక్షిణ పాణి ముంజెయిన్
దనపిడికింట బట్టి, విలుదాగెను మధ్యన నంచునెంచెదన్.

## 48

అహస్సూతే సవ్యం తవనయనమర్కాత్మకతయా
త్రియామాం వామం తే సృజతి రజనీనాయకతయా,
తృతీయా తే దృష్టిర్దరదలిత హేమాంబుజరుచిః
సమాధత్తే సంధ్యాం దివస నిశయో రంతరచరీమ్ ॥

అవ : శ్రీదేవి నేత్రముల వర్ణన.

అరయన్ నీ కుడికన్ను గూర్చు పవలయ్యర్కాన్వయూపాన;
రాతిరినీ దాపలికంట గల్గు గిరిజా! కల్పించి చంద్రాత్మతన్;

దరవిస్ఫారిత హేమనీరజకళిస్ దర్పోన్నత్తు
సీఘాంలనే త్రపముల్ మించి,
తవంలరమ్మునను సంభావించు పంక్త్యాద్వయిన్.

## 49

విశాలా కల్యాణీ స్ఫుటరుచిర యో ధ్యాకువలయై।
కృపా ధారాధారా కిమపి మధురా భోగవతికా ।
అవన్తీ దృష్టిస్తే బహునగరవిస్తారవిజయా
ధ్రువం తత్తన్నామ వ్యవహరణ యోగ్యావిజయతే ॥

అవ : శ్రీదేవి దృక్కుల వర్ణన.

సురుచంబై సు"విశాల"మై శుభదమై శోభిల్లు "కల్యాణి"యై ।
ధరనా కల్ప "అయోధ్య"యై వరకృపాధారమ్ము నౌ "ధార"యై।
వరదా! "భోగవతీ", "యవంతి" "మధుర" వ్యాఖ్యన్
సమాఖ్యాతమై
వరలున్ నీ "విజయా" ఖ్యదృష్టినగర వ్యాప్తప్రయుక్తంబునై ॥

## 50

కవీనాం సందర్భ స్తబక మకరన్దైక రసికం
కటాక్షవ్యాక్షేప భ్రమరకలభౌ కర్ణయుగళం ।
అముఞ్చన్తౌ దృష్ట్వాతవ నవరసాస్వాదతరళా
వసూయా సంసర్గా దళిక నయనం కించిదరుణమ్ ॥

అవ : శ్రీదేవి ఫాలనేత్ర వర్ణన.

నవనవకవీంద్రకావ్యసుమసాంద్రమరంద రసైకపానత త్పరమగు
కర్ణయుగ్మమునుఁజాయకె యుంటి రసప్రలుబ్ధతా భరమున
వీనుకొనంబుఁద్రాకెడి చూడ్కులం దేంట్లజాడి,
నీ స్ఫురదురు ఫాలలోచన మనోజ్ఞమెయిన్
నగమెళ్లవారెతిన్.

## 51

శివే శృంగారార్ద్రా తదితరజనే కుత్సనపరా
సరోషా గంగాయాం గిరిశ[1]నయనే విస్మయవతీ ।
హరాహిభ్యో భీతా సరసిరుహ సౌభాగ్య[2]జయినీ
సఖీషు స్మేరా తే మయి జననీ దృష్టిస్సకరుణా ॥

అవ : శ్రీదేవి దృష్టి మరియొకసారి వర్ణితము.

భవు శృంగారరసార్ద్రితస్ఫురణం బీభత్సమ్మునన్,
జాహ్నవి సవతిన్ గ్రోధము కోర,
నద్భుతమునన్ సర్పళ్లభయానకమున్,
శివనర్మంబులఁబీతిచే, సరసిజశ్రీ గెల్పువీరమ్మునన్,
స్వవయస్యాళిని నవ్వులన్ గను కనుల్
పాలించు నాపైఁగృపన్.

1 'చరితే' అని పాఠాంతరము

2 'జననీ' ,,

## 52

గతే కర్ణాభ్యర్ణం గరుత ఇవ పక్ష్మాణి దధతీ
పురాం భేత్తుశ్చిత్త ప్రశమరస విద్రావణ ఫలే ।
ఇమే నేత్రే గోత్రాధరపతి కులోత్తంసకలికే
తవాకర్ణాకృష్ట స్మరశరవిలాసం కలయతః ॥

అవ : శ్రీదేవి నేత్రములు మరల 52 నుంచి 54 శ్లోకములలో వర్ణింపబడుచున్నవి.

వలియలరేని వంశమున వర్ధిలినట్టి సుమావతంసమా కలికా!
నీ కనుల్ చెవులగ్రమ్ముల ఈకలుబోలు రెప్పలన్ గలిగి,
పురారి శాంతమును గాయమొనర్పగ
పూనుకొనంగ గలిమిగ లాగబడ్డ స్మరకాండ విలాసము
నినదించెడిన్.

## 53

విభక్త త్రైవర్ణ్యం వ్యతి[1]కలిత లీలాంజనతయా
విభాతి త్వన్నేత్ర త్రితయమిద మీశానదయితే ।
పునఃస్రష్టుం దేవాన్ ద్రుహిణహరి రుద్రానుపరతాన్
రజస్సత్త్వం బిభ్రత్తమ ఇతి గుణానాం త్రయమివ ॥

---

[1] "కరిత" అని పాఠాంతరము

కనులకుసోయగంబొదవగానిడుకాటుక రేకసొంపునన్ జననికా!
మూడు వన్నెలనెసంగెడు నీనయనత్రయమ్మునున్,
మునుపటియమ్ముఁబొందిన త్రిమూర్తుల విష్ణువిరించిరుద్రులన్
మునుపగఁజూచికూర్చెనొ గుణంబుల సత్త్వరజస్తమంబులన్!

## 54

పవిత్రీకర్తుం నః పశుపతి పరాధీనహృదయే
దయామిత్రైర్నేత్రైరరుణధవళశ్యామరుచిభిః ।
నదః శోణో గంగా తపన తనయేతి ధ్రువముమం
త్రయాణాం తీర్థానా ముపనయసి సంభేదమనఘమ్॥

దయనింపారుసితాఽసితారుణ రుచుల్ దాల్చెన్ భవన్నేత్రముల్
స్వయమే గంగను శోణునున్ యమునను న్వాయుత
తీర్థత్రయా
పయమున్ సంగమరూపమందొనగి,
మా పాపంబులన్ బాపగా
నియమించెన్; భవదంగ్రిహృత్పర శివా!
నిక్కంబుగా బల్కెదన్.

## 55

నిమేషోన్మేషాభ్యాం ప్రళయ ముదయం యాతిజగతీ
తవే త్యాహుస్సన్తో ధరణి ధరరాజన్య తనయే ।
త్వదున్మేషా జ్జాతం జగదిద మశేషం ప్రళయతః
పరిత్రాతుం శంకే పరిహృతి నిమేషా స్తవదృశః ।

అవ: శ్రీదేవి కనుల నిమేషోన్మేషములు వర్ణితము.

నయనోన్మేష నిమేషముల్ జనిమృతిన్ గల్గించునంచీభువిన్
భయభక్తుల్గొని యోగులెల్ల జగదంబా! నిన్ను గీర్తింత్రు;
నీ జయమౌ గాత!
నమున్మిషదృక్కలా సంజాతమౌ లోకమున్
లయభీతిన్ దొలగించి కావ, నిమిషోల్లానంబె చాలించితే?

## 56

తవాపర్ణేకర్ణే జపనయనపైశున్యచకితా
నిలీయన్తేతోయే నియతమనిమేషాశ్శఫరికాః ।
ఇయంచ శ్రీర్బద్ధచ్ఛదపుటకవాటం కువలయం
జహాతి ప్రత్యూషే నిశిచవిఘటయ్య ప్రవిశతి ॥

అవ: శ్రీదేవి నేత్రముల మహాత్మ్యము మరల చెప్పబడు చున్నది.

చెవిదరిఁ జేరి చెంత నివసించుచుఁ
గొంతెము నెవ్వనీమక న్గవయుని భీతిఁజెంది,
యుదకంబున దాగుచు నెప్పుడాల్ప జాలవు శఫరుల్,
భవన్నయన లక్ష్మితోగఁ విధనాడు వేసవఁ
నవలుషగన్ దళోన్నత కవాటముక్రమణ్ణకీసియూరెడిన్.

## 57

దృశాద్రాఘీయస్యా దరదళిత నీలోత్పలరుచా
దవీయాంసం దీనం స్నపయ కృపయా మామపి శివే ।
అనేనాయం ధన్యో భవతి న చ తే హానిరియతా
వనే వా హర్మ్యే వా సమకరనిపాతో హిమకరః ॥

అవ: శ్రీదేవి కృపా దృష్టి తనపై బడుమని వేడుట.

నిడుపై, నీలదళమ్ముటోత్పలరుచిన్
నింధాడునీక్కన్గవన్ దయవమ్మ
నను దీను దూరగునిన్!
తద్దానలేశంబుచే కడుధన్యాత్ముఁడనౌదునేను,
కొఱతల్ గాచెందునీ కమ్మరో!
యడవిన్మేడనయిన్ హిమాంశుడు సమున్దై కాయడే
వెన్నెలల్?

## 58

అరాళం తే పాళీయుగళ మగ రాజన్యతనయే
న కేషా మాధత్తే కుసుమ శరకోదండకుతుకమ్ ।
తిరశ్చీనో యత్ర శ్రవణ పథముల్లంఘ్య విలస
న్నపాంగ వ్యాసంగో దిశతి శరసంధానధిషణామ్ ॥

అవ : శ్రీదేవి చెవి కమ్మలు వర్ణింపబడుచున్నవి.

నీపాళీయుగళంబరాళమగుట, న్నీహారశైలాత్మజా!
చాపం బిద్ది స్మరీయమంచు నెవరా శంకింప రద్దమ్ముగా
నాపాంగీనవిలాసముల్
శ్రవణ సీమాక్రాంతతన్ బొంది సంతీపింపన్,
మరుతీక్ష్ణసాయకములెంతే, దీవ్రమైనట్లుండన్?

## 59

స్ఫురద్గండాభోగ ప్రతిఫలిత తాటంకయుగళం
చతుశ్చక్రం మన్యే తవముఖ మిదం మన్మథ రథమ్ ।
యమారుహ్య ద్రుహ్యత్య వనిరథ మర్కేందు చరణం
మహావీరో మారః ప్రమథపతయే సజ్జితవతే ॥

అవ: శ్రీదేవి చెక్కిళ్లు వర్ణింపబడుచున్నవి.

నిగనిగలీను చెక్కిళుల నీ చెవికమ్మలు తళుక్కుమన,
నీ మొగమును నాల్గుచక్రములు పూన్చినయమ్మపు తేరటందునే
నగజ!
వహించుచక్రధృతమైన రథారథమెక్కివచ్చుని
మగనిన సైన్యనిన్
మదుడు మారుని దాసిని యెక్కియుదుర్కొనన్.

## 60

సరస్వత్యాస్సూక్తీరమృతలహరీ కౌశలహరీః
పిబన్త్యాశ్శర్వాణీ శ్రవణచులుకాభ్యామవిరళమ్ ।
చమత్కార శ్లాఘా చలిత శిరసః కుణ్డలగణో
ఝణత్కారైస్తారైః ప్రతి వచన మాచష్ట ఇవతే ॥

అవ: శ్రీదేవి చెవి కమ్మల ఝణంఝణత్కార ధ్వని వర్ణితము.

అందివ్యామృత పిబికాభిధవ సంతోషంబుగావించు
నీ పలుకున్ వేనియ వీనుల్ ఝుకుంటే బల్కులు సేవించుచున్;
కలవంకింపగ నీచమత్కృతికి మోదమ్మొందు వాగ్దేవి,
యుజ్జ్వలతమ్ముంఠల నాదముల్ ప్రతి వచస్సందమ్ము
లట్లయ్యెడిన్.

## 61

అసౌనాసా వంశస్తుహినగిరి వంశధ్వజపటే
త్వదీయో నేదీయః ఫలతు ఫలమస్మాకముచితమ్ ।
వహత్యన్తర్ముక్తాశ్శిశిరకర నిశ్వాస గళితా
స్సమృద్ధ్యాయస్తాసాం బహిరపి న ముక్తామణి ధరః ॥

అవ : శ్రీదేవి నాసా దండము గుఱించి చెప్పబడుచున్నది.

ఉరుసీహారధరాధరేంద్ర పృథు వంశోద్యత్పతాకా!
[1]సుధాకర నిశ్వాస పకంపనా విధృతముక్తాజాలమున్ లోన,
దత్సరణిన్ వెల్పలిముత్యమున్ గులుకు నాసావంశ
మత్యన్తమున్
దరిలోనున్న ఫలమ్ము మాకుచితమై
నా తల్లి! పండించుతన్.

## 62

ప్రకృత్యారక్తాయా స్తవ సుదతి దంతచ్ఛదరుచేః
ప్రవక్ష్యేసాదృశ్యం జనయతు ఫలం విద్రుమలతా।
నబింబం తద్బింబ ప్రతిఫలన రాగాదరుణితం
తులామధ్యారోఢుం కథమివ విలజ్జేత కలయా ॥

---

[1] చంద్ర నాడీరూపమైన వామ నాసికలోని యూర్పు చేజారి వచ్చిన ముత్యములు.

అవ : శ్రీదేవి పెదవులు వర్ణితము.

జననీ! స్వభావ రక్తమగు చక్కని నీయధరాన కీడువల్కన?
పవడంపుతీగయు ఫలంబును బంతపటెంజాసుమ్మ!
తానెనయునరాదు బింబఫలం, మేలన,
త్వత్ప్రతిబింబరాగమాత్రవగద యెఱ్ఱనయ్యెనది;
తానెనయౌటకు సిగ్గుచెందదే!

## 63

స్మితజ్యోత్స్నాజాలం తవవదన చన్ద్రస్యపిబతాం
చకోరాణామాసీదతి రసతయా చంచుజడిమా।
అతస్తే శీతాంశో రమృతలహరీమామ్లరుచయః
పిబన్తి స్వచ్ఛన్దం నిశినిశి భృశం కాంజికధియా ॥

అవ : శ్రీదేవి చంద్రముఖకాంతులు వర్ణితము.

నీవదనేందు బింబమున
నిగ్గులుదేరెడు నవ్వువెన్నెలల్ ద్రావుచకోరచంచువులు,
తన్మధురాతిశయాన లోచవుల్ వోవగ,
పుల్లనై పొలుచు పూర్ణసుధాకరకాంతిపూరముల్
వారిరి(ద్రావుదేల, దరవాడిగ వాచవులార, పార్వతీ!

## 64

అవిశ్రాన్తం పత్యుర్గుణగణ కథా మ్రేడనజపా
జపాపుష్పచ్ఛాయా తవజనని జిహ్వాజయతిసా ।
యదగ్రా సీనాయాః స్ఫటిక దృషదచ్ఛచ్ఛ విమయీ
సరస్వత్యామూర్తిః పరిణమతి మాణిక్యవపుషా ॥

అవ : శ్రీదేవి నాలుక వర్ణితము.

జననీ! జపాసుమాభరుచమ్మగు నీరసనమ్ము,
భర్త సద్గుణ గణవర్ణనా జపమకుంఠిత భక్తి,
నిరంతరమ్ముగా నొనరగ నప్పుడున్ జయమునొందగ,
పైన నటించుచున్నవా గ్వనిత సుధాచ్ఛ సుస్ఫటిక వర్ణము
మాణిక్యద్యుతిరాగమై.

## 65

రణే జిత్వాదైత్యా నపహృత శిరస్త్రైః కవచ భిః
నివృత్తైశ్చణ్డాంశ త్రిపురహర నిర్మాల్య విముఖైః ।
విశాఖేన్ద్రో పేన్ద్రైశ్శశి విశద కర్పూరశకలా
విలీయన్తే మాతస్తవ వదనతా మ్బూల కబలాః ॥

అవ : శ్రీదేవి తాంబూల వర్ణనము

దురమునగెల్చి వచ్చిన విశాఖ హరీంద్రులు విస్మృతులైన
ఆ హరిహరియున్ కిరీటము దయమ్మున విడి కవచ పర్వమున్
పురహరు పూలందిడిన పుష్పమున్ విడనాడి తల్లిరో ।
విరివిగ నీముఖమ్మందు వీడె తమ్ముగ్రసింపఁగోరరే ?

## 66

విపఞ్చ్యాగాయన్తీ వివిధమపదానం పశుపతే
స్త్వయారబ్ధే వక్తుం చలితశిరసా సాధువచనే
తదీయైర్మాధుర్యైరపలపిత తన్త్రీకలరవాం
నిజాం వీణాం వాణీ నిచులయతి చోలేన నిభృతమ్ ॥

అవ : శ్రీదేవి వాఙ్మాధుర్యము వర్ణితము.

పలుకువెలంది వీణపయిఁ బాడగ నీపతిగాథలెన్నఁ,
నీవలఁతి 'శబాస'టంచు శిరమల్లన యూపుచుఁబల్కుఁ దోవ,
త్వల్లలిత సుధామయోక్తి కలితంబై, మధురస్వరంబులన్
బలుకమి
దాఁగన్ నిచుళబద్ధమొనర్చును వాణి వీణియన్.

## 67

కరాగ్రేణ స్పృష్టం తుహిన గిరిణా వత్సలతయా
గిరీశే నోదస్తం ముహురధరపానాకులతయా ।
కరగ్రాహ్యం శమ్భో ర్ముఖ ముకుర వృన్తం గిరిసుతే
కథంకారం బ్రూమస్తవ చుబుక మౌపమ్యరహితమ్ ॥

భావ : శ్రీదేవి చుబుకము వర్ణింపబడుచున్నది.

వలిమలరాజు నిన్ బుడికి వత్సలతన్ స్పృశియించినట్టియున్
పలుమఱు వాతెఱన్ గఱచి పానము సేయగ త్రొట్రుపాటుచే
వలదొరవైరి పైకెగిచి పట్టుమొగమ్మను ముద్దుముందునన్,
గలిపిడియైన, నీదు చుబుకంబున కేతగునెద్ది పార్వతీ ?

## 68

భుజాశ్లేషా న్నిత్యం పురదమయితుః కణ్టకవతీ
తవగ్రీవా ధత్తే ముఖకమలనాళ శ్రియమియమ్ ।
స్వతశ్శ్వేతా కాలాగరు బహుళ జమ్బాలమలినా
మృణాళీలాలిత్యం వహతి యదధో హారలతికా ॥

అవ : శ్రీదేవి కంఠనాళము వర్ణితము

పురహరుబాహు బంధములఁ బుట్టిన
నీపులకాంకురావళి స్ఫురితగళంబు
త్వద్వదన ఫుల్లసరోజ మృణాళకాండమై మెరయఁగ,
దానిక్రింద దిగి మించెను తెల్లని హారమయ్యె నా
తామరలతవోలె, నా యగురు
మంజుమరీమసరన్ వహించెడిన్.

## 69

గళే రేఖాస్తిస్రో గతి గమక గీతైక నిపుణే
వివాహ వ్యానద్ధ ప్రగుణ గుణ సంఖ్యా ప్రతి భువః ।
విరాజన్తే నానావిధ మధురరాగాకర భువాం
త్రయాణాం గ్రామాణాం స్థితినియమ సీమాన ఇవతే

అవ : శ్రీదేవి గళమునందు ముడుతలవలెనున్న మూడు భాగ్య రేఖలు వర్ణితములు.

గతిగమక ప్రసారమున గానపు నైపుణి గల్గుగౌరి!
నీ పతిమెడకాఁగట్టి విడువన్ త్రిగుణాత్మక సూత్రమల్లెనన్

మతినొదవించు నీ మృదుగళ మంజుల రవలు
[1]సర్వరాగ సంగతములు
[2]మూడు గ్రామములఁగల్గిన [3]మురళిని జెలంగెడిన్

## 70

మృణాళీ మృద్వీనాం తవభుజలతానాం చతసృణాం
చతుర్భిస్సౌందర్యం సరసిజభవస్స్తౌతి వదనైః।
నఖేభ్య స్సంత్రస్యన్ ప్రథమ మథనాదంధకరిపోః
చతుర్ణాం శీర్షాణాం సమమభయహస్తార్పణధియా ॥

ఇట శ్రీదేవి బాహువులు వర్ణింపబడుచున్నవి

కమలభవుండు ముమ్మొదల కంఠము గోటనుఁగోసినట్టి
ఆ సుమశరవైరికిన్ జడిసి
స్తోత్రము జేయుఁ జతుర్ముఖంబులన్
సమసుకుమార తావక బిసప్రతిమాన చతుర్భుజమ్ములన్,
క్రమముగ నాల్గుశీర్షములఁగాన [4]వస్త్రహితా శ్రయార్పితకిన్

---

[1] సర్వరాగసంగతము: మేళకర్తలలోని అన్ని రాగములును

[2] షడ్జ మధ్యమగాంధార గ్రామములకు

## 71

నఖానాముద్యోతైర్నవ నళినరాగం విహసతాం
కరాణాంతే కాన్తిం కథయకథయామః కథముమే ।
కయాచిద్వా సామ్యం భజతు కలయా హన్త కమలం
యది క్రీడల్లక్ష్మీచరణతలలాక్షారసచణమ్ ॥

అవ శ్రీదేవి హస్తములు వర్ణింపబడుచున్నవి.

కరముహాకాంతులమ్మ!
నవకంజదళోదరరాగపుంజమున్ బరిహసినవ్వ,
నీదుకరవర్ణనకా కథనంబు సేయగా దరమగునే?
యొకప్పుడటి తామరపూవును బోల్పనౌను,
తా¹, సిరియడుగులత్తుకసుఁ జేనానిరాళ్ళన,
యించుకంతయేన్.

## 72

సమం దేవి స్కన్ద ద్విపవదన పీతం స్తనయుగం
తవేదం నః ఖేదం హరతు సతతం ప్రస్నుత ముఖమ్ ।
యదాలోక్యాశఙ్కాకులిత హృదయో హాస జనకః
స్వకుమ్భౌ హేరమ్బః పరిమృశతి హస్తేన ²ఝటితి ॥

¹ తా (అ తామరపువ్వు)
² 'ఝడితి' అని పాఠాంతరము.

అవ : శ్రీదేవి కుచద్వంద్వము వర్ణితము.

కరివదనుండు స్కందుడొక కాలమునఁ గుడువంగఁ నెక్కుడై
నిరతముపాలుఁగార్చుఁగని నీదనుముక్కుంఁ బాగళాన్యదా
తురత. స్వకుంభముల్ దడివి తోతపై శంకను వీడ వచ్చు,
నీ గురుకుచయుగ్మమెల్ల వుడు గూర్చు సుఖమ్ము,
హరించు దుఃఖమున్.

## 73

అమూ తే వక్షోజావమృతరసమాణిక్య కుతుపౌ
న సందేహ స్పందో నగపతి పతాకే మనసి నః
పిబన్తౌ తౌ యస్మాదవిదిత వధూ సంగరసికౌ
కుమారా వద్యాపి ద్విరదవదన క్రౌంచదళనౌ ॥

అవ : శ్రీదేవి చనుబాలు అమృతతోప మానములని చెప్పుట.

నగపతి వంశకేతన! మనంబున శంకయొకింతలేదు,
నీదగుకుచయుగ్మమద్ది యమృతంబును నింపినకెంపుసిద్దెలే
యగును!
గజాస్యషణ్ముఖులనాదిగ నీ చనుఁబాలుఁద్రావుచుఁ
విగత వధూ ప్రసంగులయి
వీడరుగా తమ బాల్యమెప్పుడున్!!

## 74

వహత్యంబ స్తమ్బేరమదనుజ కుమ్భ ప్రకృతిభిః
సమారబ్ధాం ముక్తామణిభిరమలాం హారలతికామ్ ।
కుచాభోగో బిమ్బాధరరుచిభి రన్తశ్శబలితాం
ప్రతాపవ్యామిశ్రాం పురదమయితుః కీర్తిమివ తే ॥

అవ: శ్రీదేవి కంఠమున గల తెల్లని మణిహారము వర్ణితము.

గజదనుజేంద్ర కుంభపరిఘట్టన, దుర్లిన
స్వచ్ఛమౌక్తిక ప్రజరచితాచ్ఛహారము
భవత్కుచమండలి నిండి,
క్రమ్ముగ నక్కజముగ నీదుబింబ ఫలకాంతిఁ జెలంగెడి
మోవిరంగులన్,
భుజబల విక్రమస్ఫురణఁ బొందిన ధూర్జటి కీర్తికైవడిన్.

## 75

తవ స్తన్యం మన్యే ధరణిధరకన్యే హృదయతః
పయఃపారావారః పరివహతి సారస్వతమివ
దయావత్యా దత్తం ద్రవిడ శిశు రాస్వాద్య తవ య
త్కవీనాం ప్రౌఢానా మజని కమనీయః కవయితా ॥

549

అవ. శ్రీదేవి హృదయమందలి పొంకదలి, పైకి కావ్యనాట కాది రూపమై ప్రవహించుచున్న వాఙ్మయముగానెంచుట

ధరణీ ధరాత్మజాత! మదిదల్చెద నీ చనుబాలు
నీ హృదంతరమునఁ బుట్టుపొంకై దరిదాల్చిన వాఙ్మయ
రూపవాహినీ భరమని!
కానిచోఁ గుడిచి పొందు నీదయ నిండువారసద్ధిత!!
[1]ద్రవిడార్భకుండు జగతిన్ కవులందరనెల్ల మించెడిన్?

## 76

హరక్రోధ జ్వాలావళిభిరవలీఢేనవపుషా
గభీరే తే నాభీసరసి కృతసంగో మనసిజః ।
సముత్తస్థౌ తస్మాదచలతనయే ధూమలతికా
జనస్తాం జానీతే జనని తవరో మావళిరితి ॥

అవ శ్రీదేవి నూగారు 76 77 శ్లోకములలో వర్ణింపబడు చున్నది

హరకోపాగ్ని శిఖాకలాపముచేఁ నంతర్విలీనుండునై
మదనున్ నీదు గభీరనాభిసరసిన్ మాటొంద,

---

[1] ద్రవిడార్భకుండు (ఆది శంకరులు)

తద్భూషిత స్మరదేహంబునఁ బుట్టుధూమలతికా జాలమ్ము
నూగారుగా
నదవెల్లి ఈ మదినెంతు రోయచలకన్యా! శంకర ప్రేయసీ!!

## 77

యదే తత్కాళిన్దీ తనుతర తరంగా కృతి శివే
కృశేమధ్యే కించిత్తవజనని యద్భాతి సుధియామ్।
విమర్దాదన్యోన్యం కుచకలశయో రన్తరగతం
తనూభూతం వ్యోమప్రవిశదివ నాభిం కుహరిణీమ్॥

జననీ! యామున సూక్ష్మవీచికలతో సాదృశ్యమున్ బొందు
త్వత్తను మధ్యాంచితరోమరాజిఁగను పేర్తల్ తాముయోచింప
నీ చనుం న్యోన్య విమర్దనంబునఁబవన్ స్థానంబులేకునిక్కి,
ఆత్తనమధ్యా భ్రమణాలి నాభిగుహలో దాగున్నటుల్
దోచెడిన్.

## 78

స్థిరో గంగావర్తః స్తనముకుళ రోమావళి లతా
కలావాలం కుండం కుసుమశర తేజో హుతభుజః।
రతేర్లీలాగారం కిమపితవనాభిర్గిరిసుతే
బిలద్వారం సిద్ధేర్గిరిశ నయనానాం విజయతే॥

అవ: శ్రీదేవి నాభి వర్ణింపబడుచున్నది.

తనమెయ్యందపిగంగలోని సుడియై, చన్నొగ్గుంన్నోయు
రోమలతా రేఖకుఁ బాదుగా నిలుచుచున్,
మారాగ్నికిన్ కుండమై యలరన్
చిత్తజరాజకేళి గృహమై
యగ్గింపగా రానిదై బిలమై శంకరనేత్ర సిద్ధికుమ !
నాభీకూపమొప్పారెడిన్.

## 79

నిసర్గ క్షీణస్య స్తనతట భరేణ క్లమజుషో
నమన్మూర్తే ర్నారీతిలక శనకై స్త్రుట్యత ఇవ ।
చిరంతే మధ్యస్య త్రుటిత తటినీతీర తరుణా
సమావస్థా స్థేమ్నో భవతు కుశలం శైలతనయే ॥

అవ: శ్రీదేవి నడుము వర్ణింపబడుచున్నది.

స్వగుణముచే కృశించియు కుచద్వంద్వ భారశ్రమన్ వినమ్రమై
యగసుత !
మెల్లగా విఱుగునంచు భయమ్మొనగూర్చునట్టి
నీ బిగువగు మధ్యమెన్నటు విభిన్ననదీ తటభూరుహంబు లాగాగి
చిరమై చరించుచు, జయోర్జితి క్షేమముగా వెలుంగుతన్.

## 80

కుచౌ సద్యః స్విద్యత్తట ఘటిత కూర్పాస భిదురౌ
కషంతౌ దోర్మూలే కనకకలశాభౌ కలయతా ।
తవ త్రాతుం భంగా దలమితి వలగ్నం తనుభువా
త్రిధానద్ధం దేవి త్రివళి లవలీవల్లిభిరివ ॥

అవ : శ్రీదేవి నడుమునందున్న మూడుకట్లు వర్ణింపబడు చున్నవి.

ఎప్పటికప్పుడే చెమట పీనుచుఁ గంచుకమున్ బ్రిదుల్పగా
నొప్పుచుఁ జంకలం దొరయుచున్న భవత్కుచ హేమకుంభముల్
తొప్పరఁ జేయగన్ నడుముఁ జారి బిగించెను మన్మథుండు
దానప్పుడె మూడుతీగెల వహా!
త్రివళీలవలీ నిభంబుగన్.

## 81

గురుత్వం విస్తారం క్షితిధరపతిః పార్వతి నిజా
న్నితంబా దాచ్ఛిద్య త్వయి హరణ రూపేణ నిదధే ।
అతస్తే విస్తీర్ణో గురురయ మశేషాం వసుమతీం
నితంబ ప్రాగ్భారః స్థగయతి లఘుత్వం నయతి చ ॥

అవ: శ్రీదేవి యొక్క నితంబములు వర్ణింపబడుచున్నవి

అరణమొసంగె నీజనకుఁ డాదరమొప్పనగేంద్రుఁ డంబరో ।
గురుత విశాలతల్ నిజనిగూఢ నితంబమునుండితీసి
నీ పిరుదుల్ గౌరవం బదెభువిన్ సువిశాలమునై యశేష
విస్తర విధిఁగప్పు
జాల్కినయి భాసిలి యొప్పెడినాదె పార్వతీ ॥

## 82

కరీన్ద్రాణాం శుణ్డాన్ కనక కదళీకాణ్డ పటలీ
ముభాభ్యాం మూరుభ్యాముభయమపి నిర్జిత్య భవతి ।
సువృత్తాభ్యాం పత్యుః ప్రణతి కఠినాభ్యాం గిరిసుతే
విధిజ్ఞే జానుభ్యాం విబుధ కరికుంభద్వయమసి ॥

అవ: శ్రీదేవి ఊరువులు, జానువులను వర్ణింపబడుచున్నవి.

కరిరాట్తుండములన్ సువర్ణకదళీకాండమ్ములన్, రెంటినిన్
వరసౌందర్యమునన్ జయింపఁ దొడలున్;
భర్తృప్రణామంబు గాఢ్తరతిన్ జేయ
సువృత్తముల్ దృఢములై రాణిల్లునీ జానువుల్ గిరిజా ।
దిగ్గజ కుంభ యుగ్మముల సత్కృతిన్ వినిర్జించెడిన్.

## 83

పరాంజేతుం రుద్రం ద్విగుణ శరగర్భౌ గిరిసుతే ।
నిషంగౌ జంఘే తే విషమవిశిఖో బాఢమకృత ।
యదగ్రే దృశ్యన్తే దశశరఫలాః పాదయుగళీ
నఖాగ్రచ్ఛద్మాన స్సురమకుట శాణైక *నికషాః ॥

ఇట శ్రీదేవి పిక్కలు వర్ణింపబడుచున్నవి

గిరిసుత! మన్మథుండు హరుఁగెల్వఁగ బూనుచుఁ దాఁ బదింటిపిన్ శరములు నిల్పి,
నీదువరజంఘలె తూణములట్లుఁ జేసెనో ।
చరణ నఖాళి ఛద్మమునఁ జక్కని ఈ పదియంగుళమ్ములన్
సురమకుటాగ్రరత్ననికషోల్లస బాణములౌచునొప్పఁగన్!

## 84

శ్రుతీనాం మూర్ధానో దధతి తవయౌ శేఖరతయా
మమాప్యేతౌ మాతః శిరసి దయయా ధేహి చరణౌ ।
యయోః పాద్యం పాథః పశుపతిజటా జూటతటినీ
యయోర్లాక్షా లక్ష్మీరరుణహరి చూడామణిరుచిః ॥

---

*నిశితాః అని పాఠాంతరము.

అవ : శ్రీదేవి పాదములు వర్ణింపబడుచున్నవి.

శ్రుతి శీర్షంబులు వేనిఁ దాల్చునో శిరశ్శ్రావతంసంబుగా,
సతమెవ్వానికి పాద్యమో శివజటా సంజాతయౌ గంగ,
శ్రీపతి చూడామణి శోణకాంతులగునే
ప్రత్నగ్గలాక్షరుచుల్, సతి!
నీయట్టి పదద్వయుఁ దయమెయిన్ సంధింపుమా నాతలన్ ॥

## 85

నమో వాకం బ్రూమో నయన రమణీయాయ పదయో
స్తవాస్మై ద్వన్ద్వాయ స్ఫుటరుచిరసాలక్తకవతే ।
అసూయ త్యత్యన్తం యదభిహననాయ స్పృహయతే
పశూనామీశానః ప్రమదవనకంకేళితరవే ॥

అవ : శ్రీదేవి పాదములకు నమస్కరించుట.

నీ రమణీయమౌ చరణ నీరజ యుగ్మము శుభ్ర కాంతి
విస్ఫూరకమై, యలక్తకర సార్ద్రిముపై, ప్రమదావనంబునన్
దారగశోహద క్రియకు; దాల్పునశోకమునందనూయుఁ
నమస్కరహరుండు, తత్పదనుమంబుల కంజలినే ఘటించెదన్.

## 86

మృషాకృత్వాగోత్ర స్ఖలనమథ వైలక్ష్యనమితం
లలాటే భర్తారం చరణ కమలే తాడయతి తే ।
చిరాదన్తశ్శల్యం దహనకృత మున్మూలితవతా
తులా కోటి క్వాణైః కిలికిలిత మీశానరిపుణా ॥

అవ : శ్రీదేవి కాలియందెల ధ్వని మన్మథుని నవ్వుగా వర్ణింప బడుచున్నది.

పొరపడి నిన్నరాత్రు గను పోల్చక, లిల్వ్యమరొక్క పేరుతో
పురహుడుతొగ్గినట్టి వెలిమోమున ఫాలమునందు దన్న,
నీ చరణ తలాబ్జతాడితుని శత్రువుఁ జూచిమదించు నవ్వెనో!
చిర హృదయాగ్ని తాపమునశింపగ నందెల నవ్వడిన్ వడిన్ !!

## 87

హిమానీ హన్తవ్యం హిమగిరి నివాసైక చతురౌ
నిశాయాం నిద్రాణం నిశి చరమభాగే చ విశదౌ ।
వరం లక్ష్మీపాత్రం శ్రియమతి సృజన్తౌ సమయినాం
సరోజం త్వత్పాదౌ జనని జయతశ్చిత్ర మిహ కిమ్ ॥

అవ. శ్రీదేవి పాదకమలములు మరల వర్ణింపబడుచున్నవి

హిమ శైలాగ్ర నివాసమై నిలయుంచేసిన్ ప్రకాశించుచున్,
సమయాచారులకెల్ల సంపదల నాపాదించు
నీ పాదమా హిమఖండంబులచే నశించి నిశియందెల్లప్పు
నిద్రించుచున్
రమ కున్నించుక స్థానమా కమలమున్ రట్టాద చిత్రంబటే!

## 88

పదంతే కీర్తీనాం ప్రపద మపదం దేవి విపదాం
కథం నీతం సద్భిః కఠిన కమఠీ కర్పరతులాం ।
కథంవా పాణి[1]భ్యాముపయమనకాలే పురభిదా
యదాదాయ న్యస్తం దృషది దయమానేన మనసా॥

అవ. శ్రీదేవి పాదోపరిభాగము వర్ణింపబడుచున్నది

స్థానము నీ పదాగ్రము యశస్సుల, కాపదలెల్లవారిక
స్థానము; దానినక్కవులు తాబేటి చిప్పకు బోల్చిరెట్లు?
ఎంతేనియు నున్నతంబు మనసెట్లు శివుండది పెండ్లివేళ
చేనానిచి యెత్తెనో జననీ!
యక్కఠినంబగు సన్నెకల్లుపై!

---

1 "బాహుభ్యాం" అని పాఠాంతరము.

## 89

నఖైర్నాక స్త్రీణాం కరకమల సఙ్కోచశశిభిః
తరూణాం దివ్యానాం హసత ఇవతే చణ్డి చరణౌ ,
ఫలాని స్వఃస్థేభ్యః కిసలయకరాగ్రేణ దదతాం
దరిద్రేభ్యో భద్రాం శ్రియమనిశ మహ్నాయ దదతౌ ॥

ఇట శ్రీదేవి కాలిగోరులు వర్ణింపబడుచున్నవి

సిరులన్ దీనులకున్ నిరంతర శుభశ్రీలన్ బ్రసాదించు
నీ చరణంబుల్ సురకామినీ కరసరోజశ్రేణి సంకోచము
న్బొరయఁగా
జందురులౌ నఖంబులు హసింపఁగా, స్వస్థులౌ వారికం దరకుఁ
మాత్రమొసంగు కల్పఫలసంతానంబులఁ జూచుచున్

## 90

దదానే దీనేభ్యః శ్రియమనిశమాశానుసదృశీ
మమన్దం సౌన్దర్య ప్రకర మకరన్దం వికిరతి ।
తవాస్మిన్ మన్దార స్తబక సుభగే యాతు చరణే
నిమజ్జన్మజ్జీవః కరణచరణైః షట్చరణతామ్ ॥

అవ : శ్రీదేవి చరణ కుసుమములపై షట్పదములై వ్రాలెద ననుట.

దీనులకోర్కెలన్ దనివితీరగఁ గోరినయట్టులిచ్చుచుఁ
బూనికబూర్ణమౌ సొబగు పూలమరందములొల్కుచుండు
నీ మానిత పారిజాత సుమపుంజములం జరణ ద్వయమ్ముపై,
నేనొక షట్పదంబునయి నిల్తును గాక షడింద్రియాత్మతన్.

## 91

పదన్యాస క్రీడాపరిచయమివారబ్ధు మనసః
స్ఖలంతస్తే ఖేలం భవనకలహంసా న జహతి ।
అతస్తేషాం శిక్షాం సుభగమణి మంజీర రణిత
చ్ఛలాదా చక్షాణం చరణ కమలం చారుచరితే ॥

అవ : శ్రీదేవి హంసలకు నడక నేర్పుట.

చారు చరిత్ర!
హంసములు చక్కనౌ నీనడతెల్ల నేర్వగాఁ గోరుచు,
జారిపోవుచును, కోరికవీడక వెంటనంటగన్,
సౌధకుమ్రోయునందియల సోకున
నీ సుభగైక రత్నమంజీరకలాఢ్య రావపద పద్ధతినేర్పుచు
నుండు పాదముల్.

## 92

గతాస్తే మఞ్చత్వం ద్రుహిణ హరిరుద్రేశ్వర భృతః
శివ స్స్వచ్ఛచ్ఛాయా ఘటిత కపట ప్రచ్ఛద పటః ।
త్వదీయానాం భాసాం ప్రతిఫలనరాగారుణతయా
శరీరీ శృంగారో రస ఇవ దృశాం దోగ్ధి కుతుకమ్ ॥

అవ. ఇంతవరకు శ్రీదేవి అపాతపాదము వర్ణింపబడగా మరల యామె స్వరూపము వర్ణింపబడుచున్నది.

హరిరుద్రేశ్వర ధాతలున్ జననీ!
నిన్నర్థించి నీమంచమై
వరగన్నా శివుడచ్ఛకాంతిమిషచే పాన్పెక్కి నీదుప్పటై
గిరిజా! నీయరుణారుణ ప్రతిఫలత్కాంచత్కరాగంబుచేకుర,
శృంగారరసాకృతిన్ కుతుకమున్ గూర్చున్ గదే కన్నులన్!

## 93

అరాళా కేశేషు ప్రకృతి సరళా మందహసితే
శిరీషాభా చిత్తేదృషదుపలశోభా కుచతటే ।
భృశం తన్వీమధ్యే పృథురురసిజారోహవిషయే
జగత్త్రాతుం శమ్భోర్జయతి కరుణా కాచిదరుణా ॥

అథ . శ్రీదేవి అవయవ శక్తి పొగడబడుచున్నది

చ॥ చిరికళన పూలమెత్తన మదిన్,
త్తన పీమశిలానుభావమున్,
కరము కృశత్వమున్ నడుమునన్
జనుగట్టుపయింపెద్దంతమై
కుటిలును వంకరై, నరశకోమలతన్ గని లేత నవ్వులన్,
కరుణ యపూర్వమై హాయని కైవన మయ్యెరుపస్మృతిన్గనున్ !

## 94

కళఙ్కః కస్తూరీ రజనికర బిమ్బం జలమయం
కళాభిః కర్పూరైర్మరకత కరణ్డం నిబిడితమ్ ।
అతస్త్వద్భోగేన ప్రతిదినమిదం రిక్తకుహరం
విధిర్భూయో భూయో నిబిడయతి నూనం తవకృతే ॥

అథ శ్రీదేవి భోగ్య వస్తువులు తరుగవనుట.

వారిజవైరి బింబమది వాతిపయమ్ము, కళంకమన్న
కస్తూరిని గల్గి, తత్కిరణమల్కలసద్ఘనసారముంచగా
గారుడ సంపుటంబగును,
కావున నీ దిన భోగవెచ్చముగా
పారసమాతికర్పూరము పొరెపు నింపెడి తత్కవండిలో.

## 95

పురారాతే రంతఃపురమసి తత స్త్వచ్చరణయోః
సపర్యామర్యాదా తరలకరణానా మసులభా ।
తథా హ్యేతే నీతాః శతమఖముఖాః సిద్ధిమతులాం
తవ ద్వారోపాన్తస్థితిభి రణిమాద్యాభి రమరాః ॥

౯౫ ఇంద్రాది దేవతలు శ్రీదేవి ద్వారపాలకులని చెప్పుట

పురవైరిప్రియ! దేవి!
నీ చరణముల్ పూజించు మర్యాదలన్
సరిగా నేర్తురె యెవ్వరేని మనముల్ చాంచల్య మొందంగ?
ఆ సురనాథాద్యమరుల్ భవద్గృహ బహిః స్థానంబులన్ గాచుచున్
వరదానంబులఁ సప్తసిద్ధులుగనన్ వర్తింత్రు సంతుష్టులై

## 96

కలత్రం వైధాత్రం కతి కతి భజన్తే న కవయః
శ్రియో దేవ్యాః కో వా న భవతి పతిః కైరపి ధనైః ।
మహాదేవం హిత్వా తవ సతి సతీనామచరమే
కుచాభ్యా మాసఙ్గః కురవకతరో రప్యసులభః ॥

అవ : శ్రీదేవి పాతివ్రత్య మహిమ.

ఎందరు సూక్తిమత్కవివరేణ్యులు కొల్చిపరించి కామినీ
లొందరు?
ఎప్పుడింత ధన భూపతియై పతికాడు ఇందిరా సుందరికిన్?
సతీతిలక! చూతగఁ సీరుడు తప్పు దోహదం బందగనేని
నీ కుచమునంటగ నేర్చునె గోరటంబయేన్?

## 97

గిరామాహుర్దేవీం ద్రుహిణ గృహిణీ మాగమవిదో
హరేః పత్నీం పద్మాం హర సహచరీ మద్రితనయామ్ ।
తురీయాకాపి త్వం దురధి గమనిస్సీమ మహిమా
మహామాయా విశ్వం భ్రమయసి పరబ్రహ్మమహిషి ॥

అవ : శ్రీదేవి సర్వశక్తి స్వరూపిణియని చెప్పుట.

ఆగమవేత్తలున్ బిలుతురమ్మరో
"బ్రాహ్మి"వి "వాణి" యంచునిన్
"సాగరకన్య!" "విష్ణుసతి"! "శాంకరి" "అద్రికుమారి"
యంచునున్;
కాగ, తురీయవై పలుకుకందగ రాని యసీమితా మహా
భాగమహత్వ మాయవయి
భ్రాంతినిఁగొల్పెదు విశ్వమంతటన్ ॥

## 98

కదాకాలే మాతః కథయ కలితాలక్తక రసం
పిబేయం విద్యార్థీ తవ చరణ నిర్ణేజన జలమ్ ।
ప్రకృత్యామూకానామపి చ కవితా కారణతయా
కదా ధత్తే వాణీముఖకమల తామ్బూల రసతామ్ ॥

అవ : శ్రీదేవి పాదజలము యొక్క మహిమ.

భవదాలక్త రసార్ద్రి పాదయుగళ ప్రాగ్ధౌత తీర్థమ్మునున్
జవులారంగను గ్రోలివిద్యలను నేసాధించుటెన్నండొకో?
కవితాహేతువు జన్మమూగలకునౌ! కల్యాణి!
వాణీముఖోద్య తాంబూలరసత్వమెప్పుడది సంపాదించునో!
తెల్పవే.

## 99

సరస్వత్యా లక్ష్మ్యా విధిహరిసపత్నో విహరతే
రతేః పాతివ్రత్యం శిథిలయతి రమ్యేణ వపుషా ।
చిరంజీవన్నేవ క్షపిత పశుపాశవ్యతికరః
పరానన్దాభిఖ్యం రసయతి రసం త్వద్భజనవాన్ ॥

అవ : షట్కమల భేద సిద్ధాంతము.

సిరినిన్ వాణినిఁ గూడి యాడఁగదనిన్సేవించువాడంబరో!
హరివాగీశసపత్నుడై! సుభగరమ్యాకారుడై శీలమున్

హరియించును రతిఁజేరి; సత్యమగు బ్రహ్మానందమున్
గ్రోలెడిన్;
చిరజీవుండగు పాశముక్తుడగుచున్
జీవాత్మనిస్సంగుడై.

## 100

ప్రదీపజ్వాలాభిర్దివసకర నీరాజనవిధిః
సుధా సూతేశ్చంద్రోపలజల లవైరర్ఘ్య రచనా ।
స్వకీయైరంభోభి స్సలిల నిధి సౌహిత్యకరణం
త్వదీయాభిర్వాగ్భి స్తవజనని వాచాంస్తుతిరియమ్ ॥

అవ : స్తుతియొక్క ముగింపు.

దినమణికారతిచ్చుట ప్రదీపశిఖాళి,
సుధాప్రసూతికిన్ శశికాంతరత్న సలిలంబు జలఁగొని
యర్ఘ్యమిచ్చుటల్
తనదగు నీటనంబునిధిఁ దన్పుట తల్లికా!
నీదువాక్కులన్
నినువినుతించుటయ్యదియు నిక్కము; నాయవి కావు
యీ స్తుతుల్.

A.C. No. 544

# శుద్ధ ప్రతి

| క్రమ సంఖ్య | పుట | శ్లోక సంఖ్య | పైనుంచి వరుస (లైను) సంఖ్య | ఉన్నది | ఉండవలసినది |
|---|---|---|---|---|---|
| 1 | 11 | 14 | 12 | పీదపాదాబ్జ | సీసపాదాబ్జ |
| 2 | 16 | 22 | 13 | "గిరిజా!నన్ను" | "గిరిజా! నన్ను" |
| 3 | 17 | 24 | 15 | యోగ్రమోహ్యా | యోగ్రహ్యా |
| 4 | 23 | 32 | 12 | వపుపత్వ | వపువత్వ |
| 5 | 23 | 33 | 16 | హృదీశత్తైః | హృతీశత్తైః |
| 6 | 28 | 39 | 5 | మహేశ్వరిన్ | మాహేశ్వరిన్ |
| 7 | 28 | 40 | 10 | వర్తిలుచు | వర్తిలుచు |
| 8 | 29 | 41 | 6 | మూర్తి | మూర్తి |
| 9 | 47 | 68 | 5 | హారమయ్యుతా | హారమయ్యు |
| 10 | 49 | 71 | 7 | బరిపరినవ్వ | బరిపరినవ్వ |
| 11 | 51 | 74 | — | 7 | 74 |
| 12 | 61 | 75 | | 7 | 75 |
| 13 | 52 | 75 | 2 | వాఙ్మయు | వాఙ్మయము |
| 14 | 53 | 78 | 16 | సయుద్వానాం | వపునాదాం |
| 15 | 57 | 83 | 4 | స్వరమకుట | స్వరమకుట |
| 16 | 59 | 87 | 19 | లక్ష్మీపాత్రం | లక్ష్మీపాత్రం |
| 17 | 63 | 92 | 1 | మత్సృత్వం | మత్సృత్వం |
| 18 | 67 | 98 | 8 | మూగం | మూకం |
| 19 | 67 | 99 | 15 | షట్క్రముల భేద సిద్ధాంతము | బ్రహ్మానంద ప్రాప్తి |
| 20 | 68 | 100 | 15 | నాయనికాపు | నాయనికాప్వ |

# కీ. శే. డా॥ బూర్గుల రామకృష్ణ రావు గారి రచనలు

ముద్రితములు

1. కృష్ణ శతకము (స్వీయ రచన)
2. సారస్వత వ్యాస ముక్తావళి
3. పండిత రాజ పంచామృతము

   (జగన్నాథ పండితరాయల లహరీ పంచకమునకు ఆంధ్ర పద్యానువాదం)
4. శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము (సంస్కృతము-తెనుగు)
5. సర్మద్ గీతములు (సూఫీ సర్మద్ షహీద్ రుబాయీలకు ఆంధ్ర పద్యానువాదం)*
6. ఉమర్ ఖయ్యాం (ఉమర్ ఖయ్యాం రుబాయీలకు ఆంధ్ర ఆంధ్ర పద్యానువాదం)*
7. కనకధారా స్తవము. (శ్రీ శంకర భగవత్పాదాచార్యుల స్తుతికి ఆంధ్ర పద్యానువాదం)*
8. పుష్పాంజలి (భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారిపై పద్య శతము)*
9. ఆంధ్ర మహాభాగవతము (హిందీ భాషలో సమీక్ష)
10. Random Reflections
11. Cultural Synthesis of India
12. సౌందర్యలహరి (శ్రీ శంకర భగవత్పాదాచార్య కృతికి ఆంధ్ర పద్యానువాదం)*

---

* ఈ గుర్తు గల పుస్తకములు మినహా తక్కిన పుస్తకములు అలభ్యములు.

## అముద్రితములు

1. శ్రీ నృసింహ పంచోత్పలమాల
2. సాగర గీతములు
3. ఆంధ్ర మహాసభ పర్యటనానుభవములు (ద్విపద రచన)
4. శ్రీ స్తుతి (శ్రీ వేదాంత దేశికుల సంస్కృత రచనకు ఆంధ్ర పద్యానువాదం)
5. శ్రీనివాస షట్కము (సంస్కృత శ్లోకములు)
6. రామ స్తవము ( ,, ,, )
7. భగవతీ స్తుతిః ( ,, ,, )
8. మరుత్ సందేశము ( ,, ,, )
9. మనోవేదనా ( ,, ,, )
10. పారశీక వాఙ్మయ చరిత్ర
11. కేరళీయ ముఖ్య సంస్కృత సందేశ కావ్యములు
12. కేరళ దేశము
13. మలయాళ భాషాసాహిత్యము
14. తెలుగు భాషపై ఉర్దూ భాషా ప్రభావము
15. రాధాకృష్ణుని భారతదర్శనము
16. తెలుగు ఛందో వికాసము
17. ఆంధ్ర సారస్వత చరిత్రలో ప్రాచీన యుగకర్తలు

18. నవ్య సాహిత్యము

19. సహజీవన్ కే అమర్ కీర్త్ కుతుబ్‌షాహీ దర్బార్ (హిందీ)

20. భావ మంజరీ

ఇవి కాక ఆంధ్రాంగ్ల, ఉర్దూ భాషలలో అనేక వ్యాసములు, ఖండ కావ్యములు, ఇతరుల గ్రంథములకు వ్రాసిన తొలిపలుకులు, పీఠికలు, అభిప్రాయములు, పరిచయములు, సందర్భోచితమైన చాటువులు, ప్రారంభ-స్నాతకోపన్యాసములు, రేడియో ప్రసంగములు వేరే కలవు. వీనిలో కొన్ని పత్రికలలో ప్రచురితమైనవి, కొన్ని కానివి.

AC No. 544

Sri Sankara Bhagvathpadacharya's

# SOUNDARYALAHARI



Pratyusha Publication-21 Price Rs. 16/-

HYDERABAD (A. P.)
1989